# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

గుంటూరు - సోమవారం 5 మే 2025 | సంపుటి:9 | సంచిక:129 | పేజీలు:8+4 | వెల: రూ.5

GUNTUR | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM


## స్వామి శివానంద కన్నుమూత



### 128 ఏండ్ల యోగా గురువు మృతికి ప్రధాని మోడీ సంతాపం

విఖ్యాత యోగా గురువు, పద్మశ్రీ గ్రహీత 128 ఏండ్ల వయసున్న స్వామి శివానంద వారణాసిలోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. 1896 ఆగస్టు 8న అవిభాజ్య భారత్(ప్రస్తుత బంగ్లాదేశ్ లోని) లోని సిల్హెత్ జిల్లాలో నిరుపేద కుటుంబంలో స్వామి శివానంద జన్మించారు.

2

## మన కోహినూర్ తిరిగొస్తుందా?



2

## మోడీతో ఎయిర్ చీఫ్ మార్షల్ భేటీ



**ఢిల్లీ, మే 4:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ భేటీ అయ్యారు. ఢిల్లీలోని ప్రధాని నివాసంలో ఈ సమావేశం జరిగింది. భారత వాయుసేనతో ఘర్షణ జరగొచ్చంటూ పాక్ రక్షణ మంత్రి ఖవాజ ఆసీఫ్ భయాందోళనలు వ్యక్తం చేసిన నేపథ్యంలో ఈ భేటీ ప్రాధాన్యత సంతిరించుకుంది. అంతకు ముందు రోజే నౌకాదళాధిపతి అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠీ కూడా ప్రధానిని ఆయన నివాసంలో కలుసుకున్నారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భద్రతా వ్యవహారాల

...మిగతా 2లో

### భారత వాయుసేనతో ఘర్షణ జరగొచ్చు

మరో పల్లవి ఎత్తుకున్న పాక్ రక్షణ మంత్రి 2

## క్రియేటివ్ ల్యాండ్ ఆసియాతో అవగాహన ఒప్పందం..

# సీఎం హర్షం



**అమరావతి:** భారతదేశపు తొలి ట్రాన్స్‌మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ సిటీ అయిన క్రియేటర్ ల్యాండ్‌ను ప్రజా రాజధాని అమరావతిలో ప్రారంభించడానికి రాష్ట్ర ప్రభుత్వం చరిత్రాత్మక అవగాహన ఒప్పందం కుదుర్చుకుందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఈ శుభపరిణామాన్ని ప్రకటించడం ఎంతో సంతోషంగా ఉందని 'ఎక్స్' వేదికగా ఆయన పేర్కొన్నారు. 25,000 ఉద్యోగాలను సృష్టించే లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్ రూపొందిందని వివరించారు. విదేశీ పెట్టుబడుల్ని ఆకర్షించడానికి, పెద్దఎత్తున అభివృద్ధి చేయడానికి ఇది దోహదపడుతుందన్నారు. రాష్ట్రంలో స్థానికుల ప్రతిభను ప్రపంచానికి అందించే శక్తిమంతమైన సాధనమిదని చెప్పారు. ఈ ప్రపంచస్థాయి సజనాత్మక టౌన్‌షిప్ చలనచిత్రం, గేమింగ్, సంగీతం, వర్చువల్ ప్రొడక్షన్, కథల తయారీతో పాటు ఏఐ ఆధారిత కంటెంట్‌కు కేంద్రంగా ఉంటుందని వెల్లడించారు. అత్యాధునిక మౌలిక సదుపాయాలు, ప్రపంచ భాగస్వామ్యాలు మన యువతకు నైపుణ్యం కల్పించడానికి క్రియేటర్‌ల్యాండ్ అకాడమీ వేదిక కానుందని తెలిపారు. సజనాత్మక, డిజిటల్ పరిశ్రమలకు ప్రపంచ గమ్యస్థానంగా ఇది మారుతుందన్నారు.

## 26,214 జంటలకు పెండ్లి



### టీటీడీ కల్యాణ వేదికకు ఎనలేని స్పందన



**తిరుమల, మే 4:** తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) నిర్వహిస్తోన్న ఉచిత వివాహాలకు ఎనలేని స్పందన వచ్చింది. 2016 ఏప్రిల్ 25 నుంచి తిరుమల పాపావినాశనం రోడ్డులోని కళ్యాణ వేదిక వద్ద తితిదే ఉచిత వివాహాల కార్యక్రమం నిర్వహిస్తూ వస్తోంది. 2025 మే 1 వరకు తితిదే ఆధ్వర్యంలో 26, 214 వివాహాలు జరిగాయని టీటీడీ ప్రకటించింది. పెండ్లి జరిగాక వధూవరులు, వారి తల్లిదండ్రులతో కలిపి ఆరుగురికి ప్రత్యేక ప్రవేశ దర్శనం ద్వారా శ్రీవారి దర్శనాన్ని కల్పిస్తారు. ఆరు లడ్డూలను కూడా బహూకరిస్తారు. అయితే, వివాహానికి వధూవరుల తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరుకావాల్సి ఉంటుంది. వారు రాలేని పరిస్థితిలో ఉంటే అందుకు సంబంధించిన ఆధార పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. అప్పుడే జంటలను ఉచిత వివాహాలకు అనుమతిస్తారు.

### వర్క్ ఫ్రమ్ బెంగళూరు చేసే జగన్‌కు

## రైతుల గురించి ఏం తెలుసు?

### మంత్రి నాదెండ్ల



**అమరావతి:** రైతులను అవమానపరిచే విధంగా మాజీ సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ విమర్శించారు. వర్క్ ఫ్రమ్ బెంగళూరు చేసే జగన్‌కు రైతుల గురించి ఏం తెలుసని ప్రశ్నించారు. అన్నదాతలపై జగన్‌కు ఏమాత్రం అవగాహన లేదన్నారు. రైతులను మోసం చేసిన వైకాపా.. రూ. 1,674 కోట్లు బకాయి పెట్టిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి రూ.11 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో రైతులను తీవ్రంగా వేధించారని నాదెండ్ల విమర్శించారు.

## బోధకులు వద్దు.. భాగస్వాములు కావాలి

### యూరోప్ దేశాధినేతలతో విదేశాంగ మంత్రి జైశంకర్ భేటీ



2

### ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా కురుస్తోన్న వర్షాలు..

# అప్రమత్తమైన రాష్ట్ర ప్రభుత్వం



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది. విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్‌తో రెశాఖ మంత్రి అనిత ఫోన్‌లో మాట్లాడారు. రాష్ట్రంలో తాజా పరిస్థితులపై ఆరా తీశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని వివిధ జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలను అనిత ఆదేశించారు. అవసరమైతే సహాయక చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని మంత్రి స్పష్టం చేశారు. తాగునీరు, విద్యుత్ సరఫరాకు ఆటంకం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్‌లో భిన్నమైన వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ ఇప్పటికే ప్రకటించారు. రెండు రోజుల పాటు రాష్ట్రంలో పలు చోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఈ క్రమంలోనే ఆదివారం బాపట్ల జిల్లాలో వర్షం దంచికొట్టింది. చీరాల, వేటపాలెం, చినగంజాం, కారంచేడు మండలాల్లో భారీ శబ్దాలతో ఉరుములు, పెనుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. వర్షం కారణంగా చీరాల పట్టణంలోని రహదారులు జలమయమయ్యాయి. చినగంజాం, పాత చీరాలలో పిడుగులు పడ్డాయి. చినగంజాంలోని రొంపేరు కాలువ సమీపంలో పిడుగుపాటుకు గేదెలు మేపుతున్న గడ్డం బ్రహ్మయ్య అనే వ్యక్తి అక్కడికక్కడే మతి చెందాడు. విజయవాడ నగరంలోనూ ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు.





### విజయవాడలో ఈదురుగాలులతో

# భారీ వర్షం

**విజయవాడ:** నగరంలో ఈదురుగాలులతో భారీ వర్షం కురిసింది. దీంతో జనజీవనం స్తంభించింది. పలుచోట్ల రహదారులపై నీరు నిలిచింది. వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు. చాలా రోజులుగా వేసవి ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్న విజయవాడ వాసులకు ఈ వర్షం కొంత ఉపశమనం కలిగించింది. విజయవాడలోని మొగల్రాజపురం, పటమట ప్రాంతాల్లో భారీ వర్షంతో రహదారులు జలమయమయ్యాయి. చిట్టినగర్ పరిసర ప్రాంతాల్లో నీరు నిలిచింది. పండిట్ నెహ్రూ బస్టాండ్ సమీపంలోకి వర్షపు నీరు చేరింది. భారీవర్షాల వల్ల ఇంద్రకీలాద్రి ఘాట్ రోడ్డును మూసివేశారు. శ్రీకనకదుర్గానగర్ గుండా భక్తులు రాకపోకలు కొనసాగించేలా ఏర్పాట్లు చేశారు.పెనమలూరు, గన్నవరం నియోజకవర్గాల్లోనూ భారీ వర్షం కురిసింది. ఈదురుగాలులకు కొన్ని చోట్ల చెట్లు రోడ్లపై పడ్డాయి. ఉయ్యూరు-కాటూరు రోడ్డుపై చెట్టు పడిపోవడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. కష్ణా జిల్లాలో భారీ వర్షాలకు పంటలు దెబ్బతిన్నాయి. వరి, మొక్కజొన్న, అరటి పంటలకు తీవ్ర నష్టం జరిగింది.

## ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు రూ.1.50 కోట్లు విరాళం



**తిరుపతి, మే 4 మనం న్యూస్:** బెంగుళూరుకు చెందిన సుయుగ్ వెంచర్స్ ఎల్ఎల్పీ సంస్థ చైర్మన్ యతీష్ సూరినేని ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు ఆదివారం రూ.1.50 కోట్లు విరాళంగా అందించారు. ఈ మేరకు తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బీ.ఆర్.నాయుడుకు విరాళం చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా దాతను చైర్మన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో లోకనాథం, పేష్కార్ రామ కృష్ణ పాల్గొన్నారు.

# ఉగ్రవాదాన్ని భూస్థాపితం చేయాలి..



**తిరుపతి:** నగరంలోని బాలాజీ కాలనీలోని అంబేద్కర్ భవన్ లో ఆదివారం లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో ఆదివారం అఖిలపక్షం పార్టీల సమావేశం జరిగింది. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తూ, యుద్ధానికి కాలుదువ్వుతున్న పాకిస్థాన్ కు గుణపాఠం తప్పదు అనే అంశంపై ఈ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నక్సలిజం వ్యవస్థలో మార్పు కోసం ఏర్పడిందని, సిద్ధాంత పరమైందని, అంతే కానీ వారు దేశానికి శత్రువులు కాదని అన్నారు. టెర్రరిస్టులకు సిద్ధాంతం ఉండదని, అరాచకం సష్టించడమే టెర్రరిజమని అన్నారు.

**టెర్రరిజాన్ని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలి...**

టెర్రరిజాన్ని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని.. నక్సలిజం అంతంపై పెట్టిన దష్టిలో పదో శాతం టెర్రరిజంపై పెట్టాలని నారాయణ అన్నారు. చనిపోయిన మతులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తున్నామన్నారు. ఉగ్రవాదాన్ని భూస్థాపితం చేయాలని, టెర్రరిజంపై వ్యతిరేకంగా ఉన్న వారిని ఐక్యం చేయాలని సూచించారు. టెర్రరిజం అంతంపై కేంద్రం ఏ నిర్ణయం తీసుకున్న వారితో కలిసి పనిచేస్తామని స్పష్టం చేశారు. టెర్రరిజంపై పోరు పేరుతో ప్రజలను ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. నీళ్లను ఆపడం తగదన్నారు. కత్తికి కత్తి, పన్నుకు పన్ను అనేది కరెక్ట్ కాదని సవాలపై పేలాలను ఏరుకోవడం మంచిది కాదని నారాయణ అభిప్రాయం వ్యక్తం చేశారు. అమరావతి పనులను శుక్రవారం పునఃప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యేక హో ఊసెత్తకుండా, రాజధాని అభివద్ధికి ప్రత్యేక గ్రాంట్లు విడుదల చేయకుండా, ఉత్తుత్తి హామీలు ప్రకటించి వెళ్లారని సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ మండిపడ్డారు. తిరుపతిలో శనివారం ఆయన మీడియాతో

...మిగతా 2లో

### తెలంగాణ హైకోర్ట్ జడ్జి

## జస్టిస్ ప్రియదర్శిని హఠాన్మరణం



**హైదరాబాద్, మనం ప్రతినిధి:** తెలంగాణ హైకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తి జస్టిస్ మాటూరి గిరిజా ప్రియదర్శిని ఆదివారం ఉదయం హైదరాబాద్ లో తుదిశ్వాస విడిచారు. ఆమె నిక్కచ్చిగా విధులు నిర్వర్తించేవారని, న్యాయమైన తీర్పులు వెలువరించేవారని న్యాయవాదులు గుర్తు చేసుకున్నారు. జస్టిస్ ప్రియదర్శిని జిల్లా జడ్జిగా పనిచేసిన సమయంలో న్యాయ సేవల సంస్థలు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాయి.

**న్యాయవాద వర్గాల్లో తీవ్ర విషాదం**

తెలంగాణ హైకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తి జస్టిస్ ఎం.జి. ప్రియదర్శిని హఠాన్మరణం పట్ల న్యాయవాద వర్గాల్లో తీవ్ర విషాదం నెలకొంది. ఆమె మృతికి పలువురు న్యాయవాదులు, న్యాయమూర్తులు సంతాపం వ్యక్తం చేశారు. జస్టిస్ ఎం.జి. ప్రియదర్శిని

...మిగతా 2లో

# వారి తప్పుడు ప్రచారాలు

### పహల్గాం ఉగ్రదాడి దర్యాప్తునకు ఆటంకంగా మారుతున్నాయి



**ఢిల్లీ, మే 4:** పహల్గాం ఉగ్రదాడి దర్యాప్తునకు తప్పుడు ప్రచారాలు ఆటంకాలేర్పరుస్తున్నాయి. జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏకు దాదాపు 200కు పైగా ఇలాంటివి ఎదురయ్యాయి. సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లు పాకిస్తాన్ నుంచి వస్తున్న తప్పుడు సమాచారాలే ఎక్కువగా ఉన్నాయి. వీటి కారణంగా దర్యాప్తులో జాప్యం చోటు చేసుకుంటోందని ఓ అధికారి వెల్లడించారు.

ఇటీవల ఇద్దరు సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్లు వ్యూయర్ షిప్ ను పెంచుకునేందుకు శ్రీనగర్ కు వచ్చి తప్పుడు ప్రచారం చేశారని ఆయన తెలిపారు. వీరిలో ఒకరు ట్యాక్సీ డ్రైవర్ ఇంటర్వ్యూను ఉద్దేశపూర్వకంగా ట్యాంపరింగ్ చేసినట్లు సమాచారం. ఇక బిహార్ కు చెందిన మరో ఇన్ ఫ్లూయెన్సర్ శ్రీనగర్ లాల్ చౌక్ వద్ద ఉద్దేశపూర్వకంగా

...మిగతా 2లో

### బ్యాంకులపై ఆర్‌బీఐ కొరడా..

# భారీ జరిమానా..

### యాక్సిస్ బ్యాంక్, ఐసిఐసిఐ, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఐడిబిఐ, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రలకు జరిమానాలు

**హైదరాబాద్, మనం ప్రతినిధి:** దేశంలోని ప్రముఖ నాలుగు బ్యాంకులపై భారతీయ రిజర్వ్ బ్యాంక్ భారీ జరిమానా విధించింది. అయితే ఈ మొత్తం జరిమానా చూస్తే రూ. 2.52 కోట్లుగా వెల్లడైంది. 2 మే 2025న అన్ని బ్యాంకులలో అతి పెద్దదైన రిజర్వ్ బ్యాంక్ ఈ ఐదు కీలక బ్యాంకులపై జరిమానాలు విధించినట్లు తెలిపింది. జరిమానా విధించిన

...మిగతా 2లో

# ఉగ్రవాదాన్ని భూస్థాపితం చేయాలి..

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడారు. పదేళ్ల కిందట రాజధాని నిర్మాణానికి వేసిన పునాది రాయిని మోదీ గుర్తు చేసుకోకపోవడం అన్యాయమన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ చేత ప్రత్యేక దా, అవసరమైన నిధులు, అభివృద్ధి పనుల మంజూరుపై ప్రకటనలు చేయించడంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విఫలమయ్యారని విమర్శించారు.

రాజధాని నిర్మాణానికి ప్రపంచ బ్యాంకు నుంచి అప్పుగా తీసుకునే రూ.15,000 కోట్లలో 10 శాతానికి మాత్రమే కేంద్ర ప్రభుత్వం బాధ్యత తీసుకొంటుందని, మిగిలిన మొత్తానికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకోవాల్సి రావడం అన్యాయమన్నారు. రాష్ట్ర ప్రయోజనాలతో సంబంధం లేకుండా ప్రధాని పర్యటన ఒక షోగా ముగిసిందన్నారు. రాష్ట్రంలో పాలకులు మారారు తప్ప అవినీతి విధానాల్లో ఏమాత్రం తేడా లేదని నారాయణ ఆరోపించారు.

# భారీ జరిమానా..

(మొదటి పేజీ తరువాయి)

5 బ్యాంకులలో యాక్సిస్ బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా ఉన్నాయి. కానీ, జరిమానా ఎందుకు విధించారనేది అందరి ఉన్న ప్రశ్న. ప్రస్తుతం దీని వెనుక ఉన్న కారణం వెలుగులోకి వచ్చింది.

**ఏ బ్యాంకుకు ఎందుకు, ఎంత జరిమానా విధించిందో, మీకు కూడా ఈ బ్యాంకుల్లో అకౌంట్ ఉందా లేదా అనేది తెలుసుకోండి...**

**1. యాక్సిస్ బ్యాంక్ పై విధించిన జరిమానా : ప్రైవేట్ సెక్టార్ యాక్సిస్ బ్యాంక్‌పై ఆర్‌బీఐ రూ.29.60 లక్షల జరిమానా విధించింది. 'ఇంటర్నల్/ఆఫీస్ అకౌంట్స్ ఆన్ ఆఫీషియల్ అసిటివిటీస్ 'పై ఆర్‌బీఐ జారీ చేసిన కొన్ని ఆదేశాలను పాటించనందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 29 ఏప్రిల్ 2025 నాటి ఉత్తర్వు ద్వారా యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌పై రూ. 29.60 లక్షల జరిమానా విధించిందని నోటీసులో పేర్కొంది.**

**2. ఐసీఐసీఐ బ్యాంక్‌పై జరిమానా: 'బ్యాంకుల్లో సైబర్ సెక్యూరిటీ ఫ్రేమ్వర్క్', 'నో యువర్ కస్టమర్'క్రెడిట్ కారడ్స్ అండ్ డెబిట్ కారడ్స్ - ఇష్యూన్స్ అండ్ కండక్ట్‌పై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జారీ చేసిన కొన్ని ఆదేశాలను పాటించనందుకు అపెక్స్ బ్యాంక్ ఐఇఐఇఐ బ్యాంప్ రూ. 97.80 లక్షల జరిమానా విధించింది.**

**3. బ్యాంక్ ఆఫ్ బరోడాపై కూడా జరిమానా: బ్యాంక్ ఆఫ్ బరోడాకు రూ.61.40 లక్షల జరిమానా పడింది. బ్యాంకులు అందించే ఆర్థిక సేవలు అలాగే బ్యాంకులలో కస్టమర్ సర్వీస్ పై కొన్ని సూచనలను పాటించనందుకు ఆర్‌బీఐ ఈ జరిమానా విధించినట్లు నోటీసు ద్వారా తెలిపింది. 880 టన్నుల బంగారం, ప్రపంచంలో 7వ స్థానం.. ఇండియా బంగారం ఎందుకో కొంటుందో తెలుసా?**

**4. ఆర్‌బీఐ బ్యాంక్ జరిమానా: ఐడిబిఐ బ్యాంకుపై కేంద్ర బ్యాంకు రూ.31.8 లక్షల జరిమానా విధించింది. 'కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా వ్యవసాయం ఇంకా అనుబంధ కార్యకలాపాలకు స్వల్పకాలిక రుణాలపై వడ్డీ సబ్సిడీ పథకం'పై కొన్ని ఆదేశాలను పాటించనందుకు ఈ జరిమానా విధించినట్లు ఆర్‌బీఐ ఒక ప్రకటనలో తెలిపింది.**

**5. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర జరిమానా: బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రపై ఆర్‌బీఐ రూ.31.80 లక్షల జరిమానా పడింది. కొన్ని సూచనలను పాటించనందుకు ఈ జరిమానా విధించినట్లు ఆర్బీఐ తెలిపింది.**

### మావోయిస్టులతో

# మాటల్లేవ్ మాట్లాడటాల్లేవ్

## నిషేధిత సంస్థలతో చర్చలేంది?

వారు తుపాకీ వీడి పోలీసులకు లొంగిపోవాల్సిందే

రేవంత్ రెడ్డి సర్కార్‌కు నక్సల్స్‌పై నిషేధం ఎత్తివేసే దమ్ముందా?

కేంద్ర కులగణన నిర్ణయం చారిత్రాత్మకం

కాంగ్రెస్ కులగణనతో బీసీలకు తీవ్ర అన్యాయం

రోహింగ్యాలపై కాంగ్రెస్ వైఖరి ఏమిటో చెప్పాలె

కొత్తపల్లిలో మీడియాతో బండి సంజయ్





కరీంనగర్,మే 4 (మనం బ్యూరో): 'మావోయిస్టులతో మాటల్లేవు... మాటాడ టాల్లేవ్. నిషేధిత సంస్థతో చర్చల ప్రసక్తే లేదు.. వాళ్లు తుపాకీ వీడాల్సిందే. పోలీసులకు లొంగిపోవాల్సిందే. వాళ్ల ప్రవర్తన మార్చుకోవాల్సిందే.' అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. మావోయిస్టు సమస్యను సామాజిక కోణంతో చూడాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆపరేషన్ కగార్ ను ఆపాలంటూ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై బండి సంజయ్ ఘాటుగా స్పందించారు. ''తుపాకులు చేతపట్టి అమాయక ప్రజలను, గిరిజనులను కాల్చి చంపడాన్ని సామాజిక కోణంతో చూడాలనడం ఏం పద్ధతి. బాంబులు (క్లైమోర్ మైన్స్) అమర్చి పోలీసులను తునాతునకలు చేసి చంపుతుంటే సామాజిక కోణంతో చూడాలా? అసలు మావోయిస్టులపై నిషేధం విధించిందే కాంగ్రెస్ పాలకులు కదా? ఇప్పుడు సామాజిక కోణం, చర్చలంటూ సన్నాయి నొక్కులు నొక్కడమేంది? ఎంతో మంది ప్రజలను, గిరిజనులను, పోలీసులను కాల్చి చంపినప్పుడు మీకు ఈ విషయం గుర్తుకు రాలేదా?''అని ప్రశ్నించారు. రాష్ట్రంలో మావోయిస్టులపై విధించిన నిషేధాన్ని ఎత్తివేసే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందా? అని సవాల్ విసిరారు. కరీంనగర్ లోని కొత్తపల్లి ఆదివారం హనుమాన్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరైన కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. ఆపరేషన్ కగార్ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు విడ్డూరమన్నారు.. మావోయిస్టులు గిరిజనులను, అమాయకులను, బాంబులు పెట్టి పోలీసులను చంపుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ నాయకులే నక్సల్స్ తో చర్చలు జరపాలని చెప్పడం వాళ్ల ద్వంద్వ నీతికి నిదర్శనం కాదా? అని ప్రశ్నించారు.

కేసీఆర్, రేవంత్ రెడ్డి ఇద్దరూ కలిసి పోటీ పడి నక్సల్స్ గురించి మాట్లాడుతున్నరని ఎద్దేవా చేశారు. మహాముత్తారంలో బాంబులు పెట్టి నక్సల్స్ ఎస్ఐని ,కానిస్టేబుల్ ను,దూరదర్శన్ జర్నలిస్టును చంపేశారన్నారు. గిరిజనులను, అమాయక ప్రజలను ఇన్ ఫార్మర్ల పేరుతో కాల్చి చంపుతుంటే సమర్థిస్తారా? వీరిద్దరూ సమాధానం చెప్పాలన్నారు. పాకిస్తాన్ పౌరులను తిరిగి పంపే అంశంపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అన్ని రాష్ట్రాలకు ఆదేశాలిచ్చినా దేశమంతా ఈ విషయంపై సీరియస్ గా చర్చలు తీసుకుంటున్నా తెలంగాణ ప్రభుత్వం మాత్రం తూతూ మంత్రంగా చర్యలు తీసుకోవడం సరికాదన్నారు.

రోహింగ్యాలు చాలా మంది ఇక్కడే నివసిస్తున్నారన్నారు. రోహింగ్యాలపై వైఖరిని తెలియజేయాలన్నారు. శాంతిభద్రతల సమస్యగా చూడాలే తప్ప మతం కోణంతో, రాజకీయ లబ్ది కోణంతో చూస్తే హైదరాబాద్ టెర్రరిస్టులకు అడ్డాగా మారే ప్రమాదముందనే విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తుంచుకోవాలన్నారు. కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చి వారం రోజులైనా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు సిగ్గు లేకుండా మావోయిస్టులతో చర్చలు జరపాలని పోటీలు పడుతూ ప్రజా సమస్యలను, 6 గ్యారంటీలను దారి మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నాయన్నారు.

కేంద్ర కులగణన నిర్ణయం చారిత్రాత్మకమన్నారు. కాంగ్రెస్ విజయమని చెప్పడం విడ్డూరంగా ఉందని ఎందుకంటే కాంగ్రెస్ కులగణన సర్వేకు, మోడీ కులగణనను పొంతనే ఉండదన్నారు. కాంగ్రెస్ కులగణనతో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. 52 శాతం జనాభా ఉన్న బీసీలను 46 శాతంగా చూపారు. 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు అమలు చేస్తున్నామని చెప్పి అందులో నుండి 10 శాతం రిజర్వేషన్లు ముస్లింలకు కేటాయించి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేస్తోందని ఆయన ఆరోపించారు.

# మోడీతో ఎయిర్ చీఫ్ మార్షల్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

క్యాబినెట్ కమిటీ భేటీ జరిగింది. ఉగ్రవాదులపై చర్యలు తీసుకునేందుకు త్రివిధ దళాలకు ఈ భేటీలో పూర్తి స్వేచ్ఛను ఇచ్చారు. లక్ష్యాలు, దాడి సమయం అవి నిర్ణయిస్తాయని నాడు సీసీఎస్ వెల్లడించింది. ఇక శుక్రవారం సన్నద్ధతలో భాగంగా యూపీలోని గంగా ఎక్స్ ప్రెస్ వేపై వాయుసేన యుద్ధ విమానాల ల్యాండిగ్, టేకాఫ్ విన్యాసాలను నిర్వహించింది.

# బోధకులు వద్దు.. భాగస్వాములు కావాలి

**ఢిల్లీ, మే 4:** ''మాకు బోధకులు వద్దు, భాగస్వాములు కావాలం''టూ మన విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ యూరప్ దేశాధినేతలకు వెల్లడించారు.ఆయా దేశాధినేతలతో సమావేశమైన ఆయన 'భారత్ తో యూరప్ సన్నిహిత సంబంధాలు నెలకొల్పాలంటే స్నేహ స్వభావం, పరస్పర ఆసక్తి కలిగి ఉండాలని అన్నారు. ప్రపంచం ఎలా పని చేస్తుందో గమనించాలని సూచించారు. మేము ప్రపంచ దేశాల వైపు చూసినప్పుడు బోధకుల కోసం కాకుండా..భాగస్వాముల కోసం ఎదురు చూస్తున్నట్లు భావించాలన్నారు. బోధకులు చెప్పే విషయాలను తమ సొంతం దేశాల్లో ఆచరించర''ని ఆయన అన్నారు.

యూరప్ తో మాకు దాదాపు 40 ఏండ్ల అనుబంధాలున్నాయని, కొన్నేళ్లక్రితం దానితో పలు ఒప్పందాలు చేసుకున్నామని జైశంకర్ ఈ సందర్భంగా వారికి గుర్తు చేశారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధ నివారణకు మాస్కో ప్రమేయం లేకుండా పశ్చిమ దేశాలు చేసిన పలు ప్రయత్నాలను విదేశాంగ మంత్రి విమర్శించారు. భారత్ ఎల్లప్పుడూ వాస్తవికతను సమర్థిస్తుందని జైశంకర్ చెప్పారు.

# స్వామి శివానంద కన్నుమూత

**వారణాసి, మే 4:** విఖ్యాత యోగా గురువు, పద్మశ్రీ అవార్డు గ్రహీత 128 ఏండ్ల వయసున్న స్వామి శివానంద వారణాసిలో తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. 1896 ఆగస్టు 8న అవిభాజ్య భారత్(ప్రస్తుత బంగ్లాదేశ్ లోని) లోని సిల్హెత్ జిల్లాలో నిరుపేద కుటుంబంలో స్వామి శివానంద జన్మించారు. ఆరేళ్ల వయసులోనే తల్లిదండ్రులను కోల్పోయిన శివానంద పశ్చిమ బెంగాల్లో గురు ఓంకారానంద గోస్వామి వద్ద పెరిగారు. ఈ క్రమంలోనే ఆయన యోగా వంటి ఆధ్యాత్మిక విషయాలను బోధించారు. తన జీవితాన్ని సమాజసేవకు అంకితం చేసిన స్వామి 50 ఏండ్లుగా పూరీలో నివసిస్తూ 400-600 కుష్టు రోగులకు సేవ చేశారు. యోగా రంగానికి చేసిన కృషికి గాను 2022లో శివానంద నాటి రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డును అందుకున్నారు.

**మోడీ సంతాపం**

శివానంద మృతిపట్ల ప్రధాని నరేంద్ర మోడీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన ఆధ్యాత్మిక సాధనను, యోగా రంగానికి చేసిన అసమానమైన కృషిని ప్రధాని కొనియాడారు. దేశంలోని ప్రతి తరానికి ఆయన స్ఫూర్తినిస్తూనే ఉంటారని పేర్కొన్నారు. శివానంద మృతి యోగా రంగానికి తీరని లోటన్నారు.

# భారత వాయుసేనతో ఘర్షణ జరగొచ్చు

**ఇస్లామాబాద్, మే 4:** 36 గంటల్లో మా పై భారత్ దాడి చేస్తుందని ప్రేలాపనలు చేసిన పాక్ రక్షణ మంత్రి ఖవాజ ఆసీఫ్ ఇప్పుడు కొత్త పల్లవి అందుకొన్నారు. భారత్ వాయుసేనతో ఘర్షణ జరిగే అవకాశాలున్నాయని చెప్పారు. ఒక న్యూస్ ఏజెన్సీకిచ్చిన ఇంటర్వ్యూలో తమ గగనతలంలోకి వచ్చేందుకు ప్రయత్నించిన రఫేల్ యుద్ధ విమానాలను అడ్డుకొన్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. 'దౌర్జన్యం అంటే కేవలం తూటాలు కాల్చడమే కాదు.. అది చాలా రూపాల్లో ఉంటుంది.

నీటి ఆపటం, మళ్లించడం వంటి కూడా అదే. ఇదే జరిగితే దేశంలో ఆకలి చావులు సంభవిస్తాయి. వారు ఏదైనా నిర్మాణానికి యత్నిస్తే.. పాక్ దానిని కూల్చేస్తుంది' అంటూ బెదిరింపులకు దిగారు. కాలం గడిచేకొద్దీ భారత్ తో ఘర్షణలు పెరుగుతాయేకానీ, తగ్గవని కూడా చెప్పాడు.

### అది.. ఫేక్ న్యూస్...

# మే 6న సీబీఎస్ఈ ఫలితాలు అని వార్తలు.. సోషల్ మీడియాలో చక్కంర్ల

## సీబీఎస్ఈ బోర్డు కీలక ప్రకటన

**హైదరాబాద్, మనం ప్రతినిధి:** సీబీఎస్ఈ 2025 ఫలితాలపై తప్పుడు సమాచారం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మే 6, 2025న 11 గంటలకు 10వ తరగతి ఫలితాలు విడుదల అవుతాయని పేర్కొంటూ వచ్చిన నకిలీ లేఖపై సీబీఎస్ఈ అధికారికంగా స్పందించింది.సీబీఎస్ఈ 10వ తరగతి ఫలితాలు 2025 కోసం దేశవ్యాప్తంగా విద్యార్థులు ఎదురుచూస్తుండగా ఫేక్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. మే 6, 2025 ఉదయం 11 గంటలకు సీబీఎస్ఈ 10వ తరగతి ఫలితాలు విడుదల అవుతాయని చెబుతూ ఒక నకిలీ అధికారిక లేఖ వైరల్ అవుతోంది. ఈ క్రమంలోనే సీబీఎస్ఈ బోర్డు స్పందించింది. అయితే, మే 2 తేదీతో ఉన్న ఈ నకిలీ లేఖలో ఫలితాల విడుదల తేదీ, మార్క్ షీట్‌లో కనిపించే వివరాలు, ఫలితాలు ఎలా చూసుకోవాలో వివరంగా ఉన్నట్లు కనిపిస్తోంది. ఇది వేలాది మందికి షేర్ అయింది. **మే 6న అనేది ఫేక్ న్యూస్**...సీబీఎస్ఈ బోర్డు స్పందిస్తూ.. 'క్లాస్ 10, 12 ఫలితాలపై ఇప్పటివరకు ఎటువంటి అధికారిక ప్రకటన చేయలేదు. దయచేసి తప్పుడు వార్తలు నమ్మవద్దు. ఎప్పుడైనా ఫలితాలు విడుదలకు సంబంధించి అధికారిక వెబ్‌సైట్‌ను చూడాలని వారు ఒక ప్రకటనలో వెల్లడించారు. కాగా, సీబీఎస్ ఈ బోర్డు పరీక్షల రాసిన విద్యార్థుల వివరాలు గమనిస్తే.. 10వ తరగతి విద్యార్థులు 24.12 లక్షల మంది ఉన్నారు. 12వ తరగతి విద్యార్థులు 17.88 లక్షల మంది ఉన్నారు. మొత్తంగా సీబీఎస్ఈ ఫలితాల కోసం మొత్తం 42 లక్షలకు పైగా విద్యార్థులు ఎదురుచూస్తున్నారు. వీరందరూ 7,842 పరీక్షా కేంద్రాల్లో ఎగ్జామ్స్ రాశారు. సీబీఎస్ఈ ఫలితాలు ఎప్పుడు అనే దానిపై బోర్డు ఇప్పటివరకు ఫలితాల తేదీపై ఎటువంటి అధికారిక ప్రకటన చేయలేదు. అయితే, గత సంవత్సరాల చరిత్రను బట్టి చూస్తే ఫలితాలు మే రెండో వారంలో వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.

# మన కోహినూర్ తిరిగొస్తుందా?

**లండన్, మే 4:** బ్రిటన్ మహారాణి కిరిటంలో పొదివి ఉన్న కోహినూర్ భారత్‌కు తిరిగొస్తుందా? అన్న ప్రశ్నకు బ్రిటన్ సాంస్కృతిక, మీడియా, క్రీడల శాఖ మంత్రి లీసా నాండీ సానుకూలంగా స్పందించారు. భారత్, బ్రిటన్ మధ్య సాంస్కృతిక కళాఖండాల మార్పిడి కోసం ఉన్నత స్థాయిలో సంప్రదింపులు జరుగుతున్నట్లు చెప్పారు. ప్రస్తుతం భారత్‌లో పర్యటిస్తున్న ఆమె ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. సృజనాత్మకత, సాంస్కృతిక, క్రీడా రంగాల్లో భారత్లో దృఢమైన భాగస్వామ్యాన్ని కోరుకుంటున్నట్లు లీసా తెలిపారు. ' సినిమా, టీవీ, మ్యూజిక్, క్రీడా రంగాల్లో బ్రిటన్ దూసుకుపోతోంది.



ఆయా రంగాలకు సంబంధించిన బ్రిటన్ ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా మంచి డిమాండ్ ఉంది. భారత్ సహకరిస్తే.. వాటిని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్ల వచ్చన్న గట్టి నమ్మకం మాకుంది. దీనిలో భాగంగానే కోహినూర్‌పైనా చర్చలు జరుగుతున్నాయి' అని లీసా తెలిపారు.

మరోవైపు పహల్గాం ఉగ్రదాడిపైనా ఆమె స్పందించారు. ఈ దారుణఘటనలో ప్రాణాలు కోల్పోయిన 26 మందికి నివాళులర్పించారు. ఇలాంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరాదని, ఉగ్రవాదం నిర్మూలనకు ప్రపంచదేశాలన్నీ కలిసి రావాలని పిలుపునిచ్చారు.

# జస్టిస్ ప్రియదర్శిని హఠాన్మరణం

(మొదటి పేజీ తరువాయి)

అంత్యక్రియలు సోమవారం (మార్చి 05న) రోజు ఉదయం హైదరాబాద్‌లో జరగనున్నాయి.



ఈ మేరకు ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు. జస్టిస్ ప్రియదర్శిని తన విధి నిర్వహణలో నిక్కచ్చిగా ఉండేవారని, కేసులను లోతుగా పరిశీలించి న్యాయమైన తీర్పులు వెలువరించేవారని పలువురు న్యాయవాదులు గుర్తు చేసుకున్నారు.

ఆమె మరణం తెలంగాణ న్యాయవ్యవస్థకు తీరని లోటని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

జస్టిస్ మాటూరి గిరిజా ప్రియదర్శిని తన విధి నిర్వహణలో నిబద్ధత, న్యాయ సూత్రాల పట్ల గౌరవంతో వ్యవహరించేవారని న్యాయవాద వర్గాలు గుర్తు చేసుకుంటున్నాయి.

### ప్రపంచ యాత్రికుడు అన్వేష్‌పై కేసు నమోదు..

# బెట్టింగ్ యాప్స్ ప్రచారానికి అనుమతులు

**300 కోట్లు అక్రమంగా ఆర్జించారంటూ వీడియోను పోస్ట్ చేసిన అన్వేష్**

**అతని ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవి**

**తప్పుడు సమాచారంతో కూడినవని గుర్తించిన సైబర్ క్రైమ్ పోలీసులు**

**హైదరాబాద్, మనం ప్రతినిధి:** ప్రపంచ యాత్రలు చేస్తూ..తన యూట్యూబ్ ఛానెల్ ద్వారా తెలుగు ప్రజలకు సుపరిచితులైన యూట్యూబర్ అన్వేష్‌పై సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలోని ఉన్నతాధికారులపై తీవ్ర ఆరోపణలు చేస్తూ అవాస్తవ సమాచారంతో కూడిన వీడియోను ప్రచారం చేశారనే ఆరోపణలపై పోలీసులు సమోటోగా ఈ కేసును స్వీకరించారు. తెలంగాణ డీజీపీ జితేందర్, హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, సీనియర్ ఐఏఎస్ అధికారులు శాంతికుమారి, దానికిషోర్, వికాస్ రాజ్ తదితరులు హైదరాబాద్ మెట్రోలో బెట్టింగ్ యాప్స్ ప్రచారానికి అనుమతులు ఇచ్చే నెపంతో రూ. 300 కోట్లు అక్రమంగా ఆర్జించారని ఆరోపిస్తూ అన్వేష్ తన యూట్యూబ్ ఛానెల్‌లో ఓ వీడియోను పోస్ట్ చేశాడు. ఈ వీడియోలో చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని..తప్పుడు సమాచారంతో కూడినవని సైబర్ క్రైమ్ పోలీసులు గుర్తించారు.

సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఓ కానిస్టేబుల్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఈ ఎఫ్ఐఆర్ నమోదు అయ్యింది. సదరు వీడియో ప్రజల్లో గందరగోళాన్ని సృష్టించే ఉద్దేశ్యంతో ఉందని ప్రభుత్వ అధికారులు, చట్టబద్ధమైన సంస్థల ప్రతిష్టను దెబ్బతీసేలా వారి పరువుకు భంగం కలిగించేలా ఉందని తమ ఫిర్యాదు లో పేర్కొన్నారు. అధికారుల విశ్వసనీయతను ప్రశ్నించేలా, ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత, ద్వేష భావాలను రెచ్చగొట్టేలా ఆ వీడియో ఉందని పోలీసులు అభిప్రాయం వ్యక్తం చేశారు. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసిన కంటెంట్ క్రియేటర్ అన్వేష్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తమ ఫిర్యాదులో కోరారు.

# వారి తప్పుడు ప్రచారాలు

(మొదటి పేజీ తరువాయి)

ఓ వర్గాన్ని రెచ్చగొట్టాడు. మరో సోషల్ మీడియా నిర్వాహకుడు సోన్ మార్గ్ ప్రాంతాన్నే పహల్గాంగా చూపించాడు. మరో పక్క దాయాది దేశం నిర్వహిస్తున్న ఫేక్ ఇన్ఫర్మేషన్ నెట్ వర్క్ పనిచేస్తోంది. దర్యాప్తు అధికారులకు తప్పుడు లీడ్లు ఇవ్వడం వంటివి జరుగుతన్నాయి. తప్పుడు కాల్స్ రావడం.. ఎవరిని పడితే వారిని అనుమానితులుగా పేర్కొనడం, డీప్ ఫేక్ వీడియోలు, బాధితులను కించపరిచే సృష్టించడం, మతాల మధ్య చిచ్చుపెట్టడం వంటివి దర్యాప్తు బృందాలకు చాలా ఆటంకాలను సృష్టిస్తున్నాయి. భారత్ సైన్యం ఆపరేషనల్ లోపాలు అంటూ పాక్ సోషల్ మీడియా ఖాతాలు తప్పుడు పత్రాలను ప్రచారంలోకి తీసుకొచ్చాయి. వీటిని పీఐబీ ఫ్యాక్ట్ చెకింగ్ తో అడ్డుకొంటుంది. సరిహద్దుల్లో షెల్లింగ్, కార్చిచ్చుకు సంబంధించిన పాత వీడియోలను కూడా ఇప్పుడు జరుగుతున్న వాటిగా చూపుతున్నారు. పాకిస్తాన్‌కు చెందిన డాన్ న్యూస్, ఏఆర్ వై న్యూస్ వంటివి పహల్గాం దాడిని భారతే చేయించిందనే స్థాయిలో ప్రచారాలు కొనసాగిస్తుండడం ఈ సందర్భంగా గమనించాల్సిన అంశమని ఆ అధికారి చెప్పారు.



# తిరుమల కల్యాణవేదికకు విశేష స్పందన

**తిరుమల, మే 4 మనం న్యూస్ :** టిటిడి నిర్వహిస్తున్న ఉచిత వివాహాలకు నూతన వదూవరుల నుండి విశేష స్పందన లభిస్తుంది. టిటిటి 2016 ఏప్రిల్ 25వ తేదీ నుండి తిరుమల పాపావినాశనం రోడ్డులోని కళ్యాణ వేదిక వద్ద ఉచితంగా వివాహాలు నిర్వహిస్తున్న విషయం విదితమే. తిరుమలలోని కల్యాణ వేదికలో 2016 ఏప్రిల్ 25 నుండి 2025 మే 1వ తేదీ వరకు 26,214 వివాహాలు అయ్యాయి. ఇందులో భాగంగా పురోహితుడు, మంగళవాయిద్యంతో పాటు పెళ్లి సమయంలో పసుపు, కుంకుమ, కంకణంను టిటిడి ఉచితంగా అందిస్తుంది.

వివాహానికి కావాల్సిన ఇతర సామాగ్రిని మాత్రం వదూవరులే తీసుకురావాల్సి ఉంటుంది. వివాహానికి వదూవరుల తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరుకావాల్సి ఉంటుంది. పెళ్లికి రాలేని పక్షంలో అందుకు సంబంధించిన ఆధార పత్రాలను సమర్పించాలి.

వివాహం అనంతరం రూ.300/-ల ప్రత్యేక ప్రవేశం ద్వారా పెళ్లికుమారుడు, పెళ్లికుమార్తెతో పాటు ఇరువురి తల్లిదండ్రులను కలుపుకుని మొత్తం 6 మందికి ఏటీసీ వద్ద గల క్యూలైన్ మార్గం ద్వారా ఉచితంగా శ్రీవారి దర్శనానికి అనుమతి స్తారు. దర్శనానంతరం ఉచితంగా 6 మంది 6 లడ్డూలను లడ్డూ కౌంటర్లు నందు పొందాలి.

**కల్యాణ వేదికకు ఆన్లైన్లోనే బుకింగ్ అవకాశం**

తిరుమలలోని కళ్యాణ వేదికలో ఉచిత వివాహలు చేసుకునేందుకు ఆన్లైన్లో కల్యాణవేదిక స్లాట్ను బుక్ చేసుకునే సదుపాయాన్ని 2016 మే 9వ తేదీ నుండి నూతన వదూవరులకు టిటిడి కల్పించింది.

ఇందుకోసం తమ సమీపప్రాంతాల్లోని నెట్ సెంటర్ లో టిటిడి వెబ్సైట్ ను సంప్రదించాల్సి ఉంటుంది. అక్కడ ఉన్న కల్యాణవేదిక కాలమ్లో అబ్బాయి, అమ్మాయి వివరాలను నమోదుచేయాలి. వదూవరులు తప్పనిసరిగా తల్లిదండ్రుల వివరాలను నమోదు చేయడమేకాక ఆధార్ కార్డులను అప్లోడ్ చేయాలి. వయసు ధృవీకరణ కోసం బర్త్ సర్టిఫికేట్ లేదా పదో తరగతి మార్క్ లిస్ట్ / టీసీ లేదా పంచాయతీ కార్యదర్శి/ మునిసిపల్ అధికారుల నుండి బర్త్ సర్టిఫికేట్ ను జత చేయాల్సి ఉంటుంది. వీటితోపాటు అందులో వివాహ తేది, సమయాన్ని వారే నిర్ణయించుకుని అప్లోడ్ చేస్తే అక్నాలెడ్జ్మెంట్ పత్రం జారీ అవుతుంది. కొత్తగా పెళ్లి చేసుకునే వారు అక్నాలెడ్జ్మెంట్ పత్రాన్ని తీసుకుని కేవలం 6 గంటల ముందు తిరుమల చేరుకుని కళ్యాణ వేదిక వద్ద ఉన్న కార్యాలయంలో వారి వివరాలను మరోసారి అక్కడి సిబ్బంది ద్వారా పరిశీలించుకోవాలి.

కరెంటు బుకింగ్ / ఆన్లైన్లో బుక్ చేసుకునే జంటలు తిరుమలలో ఉచితంగా వివాహం చేసుకొనుటకు తప్పనిసరిగా హిందూ మతస్థులై ఉండాలి. వధువుకు 18 సంవత్సరాలు, వరునికి 21 సంవత్సరాలు నిండివుండాలి. ద్వితీయ వివాహములు మరియు ప్రేమ వివాహములు ఇక్కడ జరుపబడవు. ఇతర వివరాలకు ఫోన్ - 0877 - 2263433 సంప్రదించవచ్చు.



**వివాహ రిజిస్ట్రేషన్ కొరకు**

తిరుమలలో వివాహం చేసుకున్న నూతన వదూవరులు, తమ వివాహన్ని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ''హిందూ వివాహ సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయము''ను కల్యాణవేదిక వద్ద ఏర్పాటు చేసింది. ఇందుకోసం నూతన వదూవరులు తమ వయస్సు ధృవ పత్రములు, నివాస ధృవ పత్రము, వివాహము ఫోటో, పెండ్లి పత్రిక, కళ్యాణ మండపము రసీదు పత్రాలను, వీటితో పాటు అవివాహితులుగా (అన్ మ్యారీడ్) ఉన్నట్లు స్థానిక ఎమ్మార్వో నుండి ధృవీకరణ పత్రాలను కల్యాణ వేదిక వద్ద అధికారులకు సమర్పించాలి.

ఇతర వివరాలకు ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు కార్యాలయంలో నేరుగా లేదా ఫోన్ - 0877 - 2263433 సంప్రదించవచ్చు.

తిరుమలలో వివాహం చేసుకునే దంపతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని టిటిడి కోరుతోంది.

# ప్రశాంత వాతావరణంలో నీట్ యుజి -2025 పరీక్షలు పూర్తి



- **జిల్లా రెవెన్యూ అధికారి జి నరసింహులు**

తిరుపతి, మే04 మనం న్యూస్ : జిల్లాలో మే 4న నేడు ఆదివారం నీట్ యూజీ- 2025 పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా ముగిసాయని జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు పేర్కొన్నారు. నేటి ఆదివారం నిర్వహించిన నీట్ యూజీ- 2025 పరీక్షల నిర్వహణ సరళిని ఎస్ జి ఎస్ ఆరట్స్ కాలేజీ, పద్మావతి డిగ్రీ మరియు పీజీ కళాశాల సెంటర్ల ను డిఆర్వో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో మొత్తం 4445 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా అందులో 4333 మంది హాజరయ్యారని 112 మంది గైర్హాజరయ్యారని, వెరసి మొత్తం 97.48 శాతం హాజరయ్యారని డిఆర్ఓ తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లాలో మొత్తం పది ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు జరిగిందనీ, పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించి కట్టుదిట్ట భద్రత ఏర్పాటు చేయడం జరిగిందనీ, పోలీసు సిబ్బంది పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేసారని, పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు మౌలిక వసతులైన టాయిలెట్స్, త్రాగునీరు ఉండేలా ఏర్పాటు, పరీక్షా కేంద్రాలకు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థులకు ఆర్.టి.సి బస్సులను ఉదయము మరియు సాయంత్రం సమయాలలో అందుబాటులో ఉంచడం జరిగిందనీ, ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య సిబ్బంది తో క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష కేంద్రాల వద్ద జనం గుమి కూడకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారన్నారు. పరీక్ష జరుగు కేంద్ర సమీపంలో ఎక్కడ కూడా జిరాక్స్ కేంద్రాలు లేకుండా చర్యలు తీసుకోవడం జరిగిందనీ తెలిపారు.

**తిరుపతి జిల్లాలోని పది పరీక్ష కేంద్రాలు :**

1. శ్రీ పద్మావతి గరల్స్ హై స్కూల్, వెస్ట్ చర్చి రోడ్, బాలాజీ కాలనీ, తిరుపతి.
2. పీఎం కేంద్రీయ విద్యాలయ నెంబర్ 1, తిరుపతి, హరే కృష్ణ రోడ్, యం సి ఆర్ కాలనీ, తిరుపతి
3. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం (ఉమెన్స్ యూనివర్సిటీ) శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, ఎగ్జామినేషన్ హాల్, పద్మావతి నగర్, తిరుపతి.
4. ఎస్.జి.ఎస్ ఆరట్స్ కాలేజ్ (ఆటానమస్) నియర్ లక్ష్మీపురం సర్కిల్ తిరుచానూర్ రోడ్, తిరుపతి
5. శ్రీ పద్మావతి ఉమెన్స్ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ (టీటీడీ) వింగ్ -ఏ, ఎస్ వి యూనివర్సిటీ నియర్ శ్రీ పద్మావతి గెస్ట్ హౌస్ తిరుపతి
6. శ్రీ పద్మావతి ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ అండ్ పీజీ కాలేజ్ (టిటిడి) వింగ్ - బి, ఎస్ వి యూనివర్సిటీ పద్మావతి గెస్ట్ హౌస్ తిరుపతి
7. శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ క్యాంపస్ హై స్కూల్, వెస్ట్ చర్చి రోడ్డు, బాలాజీ కాలనీ తిరుపతి
8. శ్రీ వెంకటేశ్వర జూనియర్ కాలేజ్ (టిటిడి) నియర్ సంస్కృత విద్యాపీఠం, ఎల్ఐసి రోడ్, బాలాజీ కాలనీ తిరుపతి
9. ఎస్ వి ఆరట్స్ కాలేజ్ (టిటిడి) వింగ్ ఏ, ఎస్ వి ఆరట్స్ కాలేజ్ (టీటీడీ) వింగ్ - ఏ, బాలాజీ కాలనీ తిరుపతి
10. డి ఆర్ డబ్ల్యు జూనియర్ కాలేజ్, గూడూర్, జడ్పీ హైస్కూల్ రోడ్, గూడూరు.

# తిరుపతి లో ఈదురు గాలులతో భారీ వర్షం

- **కూలిన వృక్షాలు - ధ్వంసమైన వాహనాలు**
- **సహాయక కార్యక్రమాల్లో పాల్గొన్న కూటమి నేతలు**

తిరుపతి, మే 4 మనం న్యూస్ : తిరుపతిలో ఆదివారం మధ్యాహ్నం 12:30 గంటల ప్రాంతంలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. తిరుపతి నగరంలో శ్రీ తాతయ్య గుంట గంగమ్మ దేవాలయమునకు పోవు రోడ్డు, కాపువీధి లేఔట్ లో, డిఆర్ మహల్, కర్నాల వీధి దొడ్డాపురం వీధి తదితర ప్రాంతాలలో వర్షాలు గాలికి భారీ వృక్షాలు రోడ్లపైన పడిపోవడం జరిగింది, వెంటనే వాటిని తొలగించే కార్యక్రమం నగరపాలక సంస్థ కమిషనర్, వారి సిబ్బంది, విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి రోడ్లకు అడ్డంగా పడ్డ చెట్లను తొలగించారు. విద్యుత్ వైర్లు పోల్స్ డ్యామేజ్ జరిగిన వాటి అన్నిటిని కూడా పునరుద్ధించే కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు వెంటనే విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు ప్రజలకు ఇబ్బంది జరిగిన ఈ ప్రాంతాలలో ఆంధ్రప్రదేశ్ యాదవ సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ చైర్మన్ జి నరసింహ యాదవ్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఆర్ సి



మునికృష్ణ తదితరులు పర్యటించి వెంటనే అధికారులు దృష్టికి తీసుకెళ్లి విద్యుత్ పునరుద్ధరణ మరియు చెట్లని అక్కడున్న అడ్డంగా పడి ఉన్న చెట్లని అప్పటికప్పుడు తొలగించే కార్యక్రమాల్ని దగ్గరుండి పర్యవేక్షించడం జరిగింది అదేవిధంగా డివిజన్ నెంబర్ 25 లో కర్నాల వీధి రైల్వే గేటు పక్కన గల ఒక మహావృక్షం నేలకొరిగిన ప్రాంతాన్ని అక్కటి కార్పొరేటర్ నరసింహాచారి పర్యవేక్షణలో తొలగించి వెంటనే ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయడం జరిగింది. 12వ డివిజన్ కార్పొరేటర్ ఎస్కే బాబు డి.ఆర్ మహల్ వద్ద పడిపోయిన చెట్లను పరివేక్షించి వెంటనే కూడా తొలగించే కార్యక్రమం దగ్గర నుండి పర్యవేక్షించారు. ఈ సంఘటనలపై యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ మాట్లాడుతూ ప్రజలందరూ కూడా గంగ జాతర వస్తున్న సందర్భంగా తిరుపతిలో వర్షాలు పడడం సహజంగా జరుగుతోంది కాబట్టి ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు అందరూ కూడా అప్రమత్తంగా ఉండాలని నగర ప్రజలకు విజ్ఞప్తి చేయడం జరిగింది అదేవిధంగా తాతాయగుంట గంగమ్మ దేవాలయం రోడ్డులో ఆటో ఆటో డ్రైవర్ కు చిన్నపాటి గాయాలు అవడం జరిగింది వెంటనే ప్రాథమిక చికిత్స చేయడం జరిగింది అలాగే ఒక కారు ఒక ఆటో ఒక జీపు రెండో బైక్లు రెండు షాపులు దెబ్బతిన్నాయి , వారిని ఏవిధంగా ఆదుకోవాలని రెవెన్యూ అధికారులతో మాట్లాడుతున్నట్లు తెలిపారు.

ఈ పర్యటనలో మాజీ కౌన్సిలర్ ఈతమాకుల హేమంత్ కుమార్ నాగ ప్రతాప్ దొడ్డ రెడ్డి రామకృష్ణారెడ్డి ప్రకాశ్ రెడ్డి సుదాకర్ రెడ్డి సుదాకర్ బాబు , సుబ్రమణ్యం,శరవన్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## సబితా ఇంద్రారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అరవింద శర్మ

**రంగారెడ్డి, మే 4 (మనం న్యూస్):** మాజీ మంత్రి, మహేశ్వరం శాసన సభ్యురాలు పటోళ్ల సబి తా ఇంద్రారెడ్డి కి నియోజకవర్గ బి ఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధిలో సబితమ్మకు ఎవరు సాటిదారని అన్నారు. విద్యాశాఖ మంత్రిగా ఉన్న సమయంలో నియోజకవర్గానికి దాదాపు 1300 కోట్లు తీసుకువచ్చి ఎంతో అభివృద్ధి చేశారని అన్నారు. శత్రువైన ఆపదలో ఉన్నానని సహాయం కోరి వస్తే సహాయం చేసే గొప్ప మనసున్న నేత సబిత ఇంగారెడ్డి అని అన్నారు.

# తిరుపతిలో గాండ్ల భవనం ఏర్పాటు చేయాలి

- **మాజీ ఎమ్మెల్యే బగ్గిడి గోపాల్**

తిరుపతి, మే 4 మనం న్యూస్ః స్థానిక పూజిత రెసిడెన్షియల్ ఫంక్షన్ హాల్ లో అత్యంత ఘనంగా ఏ జి టి యు పి ఎస్ ఎస్ ప్రథమ వార్షికోత్సవమును అధ్యక్షులు వాకాటి హరికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. అఖిల గాండ్ల తేలికుల ఉద్యోగ ఉపాధ్యాయుల పెన్షనర్స్ ల సంక్షేమ సంఘం ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమానికి అతిథులుగా చిత్తూరు జిల్లా కుప్పం తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్సీ గౌను వారి శ్రీనివాసులు, అలాగే పుంగనూరు మాజీ ఎమ్మెల్యే బగ్గిడి గోపాల్, కడప మాజీ ఎమ్మెల్సీ బచ్చుల పుల్లయ్య , తిరుపతి బీసీ నాయకులు యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, ఎస్వీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ చిత్రాడ అప్పారావు, ఆ సంఘంగా రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు రెడ్డి రమేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జామి పద్మావతి, రాష్ట్ర కోశాధికారి హేమాద్రి తిరుపతి జిల్లా అధ్యక్షుడు కందాటి రామ్ శెట్టి ఆ సంఘం నాయకులు కుల బాంధవులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ గౌను వారి శ్రీనివాసులు మాట్లాడుతూ గాండ్ల కులస్తు లందరూ అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే విద్య వ్యాపారాలలో ముందుకు రావాలని అలాగే రాజకీయాలలో తమకంటూ గుర్తింపు తెచ్చుకోవాలని అప్పుడే కులము ప్రజలు అన్ని విధాల అభివృద్ధి చెందుతారని అందుకు ఈ సంఘం పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళుతున్నార నీ ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు వాకాటి హరికృష్ణ ను కొనియాడారు.

మాజీ ఎమ్మెల్యే బగ్గిడి గోపాల్ మాట్లాడుతూ తిరుపతి పుణ్యక్షేత్రంలో గాండ్ల కులస్తుల కంటూ ఒక భవనాన్ని ఏర్పాటు చేసుకుంటే బాగుంటుందని అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి అత్యంత ప్రీతిపాత్రుడు కుప్పం నియోజకవర్గం నుంచి విచ్చేసిన మాజీ ఎమ్మెల్సీ గౌను వారి శ్రీనివాసులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తే తప్పకుండా పని అవుతుందని గాండ్ల కుల అభివృద్ధికి



అందరి సహాయ సహకారాలు అవసరమని అన్నారు. అలాగే ఈ వర్చుకోవచ్చు ఒక కార్యక్రమానికి విచ్చేసిన పలువురు మాట్లాడుతూ గాండ్ల కులంలో పుట్టి అన్ని రంగాలలోనూ చిన్న ఉద్యోగం నుంచి ఉన్నతాధికారులు రాజకీయ నాయకులు అందరూ కులాభివృద్ధికై పాటుపడాలని సూచనలు సలహాలు వారి అభిప్రాయాలను తెలిపారు.

ఆ సంఘం అధ్యక్షులు వాకాటి హరికృష్ణ మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి పట్టణాలు పెద్ద పెద్ద నగరాలలో ఉన్నటువంటి తమ కులస్తులందరినీ ఏకతాటిపై తీసుకురావాలన్న తపనతో తద్వారా కులంలోని ప్రజలందరూ అన్ని విధాల అభివృద్ధికి తీసుకురావాలన్న సంకల్పంతో కృషి చేస్తున్నామని అందుకు సహకరించిన అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు వాకాటి హరికృష్ణ, జిల్లా అధ్యక్షులు రావిచెట్టి, ఆ సంఘం ట్రెజరర్ డాక్టర్ భాస్కర్, జిల్లా నాయకులు బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి చెరుకుల ఈశ్వరయ్య, జిల్లా అధ్యక్షులు ఏఆర్ కుమార్, మోహన్ శెట్టి, అనంతపురం జిల్లా అధ్యక్షులు నరసింహు డు రమేష్ బాబు కలకట విజయభాస్కర్ యాదాటి శివప్రసాద్ గోపికృష్ణ రాము పైడ్రాజు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్నాథం, జిల్లా అధికార ప్రతినిధి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపులు ఐక్యత, క్రమశిక్షణకు మారు పేరు

- **మున్నూరు కాపుల అభివృద్ధికి సహకరిస్తా: ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి**
- **'మున్నూరు'లు అనిట్లో రాణిస్తు న్నారు ః ఎమ్మెల్సీ అంజిరెడ్డి**
- **ఎంకే చేయూత, ఎంకే మహాలక్ష్మి పథకాలకు శ్రీకారం**
- **కులగణన నిర్ణయానికి మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం**
- **కన్నుల పండువగా పటాన్ చెరు మున్నూరు కాపు సంఘ నూతన పాలక మండలి ప్రమాణం**




**పటాన్ చెరు, మే 4, మనం న్యూస్ ః** ప్రస్తుత సమాజంలో కుల సంఘాల పాత్ర గణనీయంగా పెరిగిందనీ, నియోజకవర్గంలోని అన్ని కుల సంఘాల అభివృద్ధికి పక్షపాతం లేకుండా సంపూర్ణ సహకారం అందిస్తున్నానని పటాన్చెరు ఎమ్మెల్యే శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు. మున్నూరు కాపులు ఐక్యత, క్రమశిక్షణకు మారుపేరనీ ఇదే స్ఫూర్తితో ఆ సామాజికవర్గం అభి వృద్ధికి భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వ హించాలని సూచించారు. ఆదివారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని మున్నూరు కాపు సంఘం కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన పటాన్చెరు పట్టణ మున్నూరు కాపు సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్రెడ్డి హాజర య్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావే శంలో ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పనిచే స్తున్నామని తెలిపారు. పటాన్చెరు పట్టణంలో మెజార్టీ కుల సంఘాల భవనాల నిర్మాణాలకు సొంత నిధులను సైతం అందించడం జరిగిందని గుర్తు చేశారు. కులం అంటేనే బలమనీ, వారి వారి కులాలలో ఆర్థికంగా వెనుకబడి ఉన్న వారి అభివృ ద్ధికి సహకారం అందించాలని కోరారు. మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆడపిల్లల పెళ్లిళ్లకోసం ఎంకే మహాలక్ష్మి పథకం తేవడం శుభపరిణామమన్నారు. మృతి చెందిన కుటుంబా లకు ఆర్థిక సాయం అందిస్తూ నిర్ణయాలు తీసుకో వడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రతీ కులంలోనూ వర్గాలు సహజమనీ, అందరినీ సమ న్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మున్నూరు కాపులు అన్ని రంగాలలో రాణిస్తున్నారనీ, అలాగే, రాజకీయ రంగంలో సైతం తమ ప్రాతినిధ్యాన్ని మరింతగా చాటి చెప్పాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. రాజకీయంగా రాణించిన ప్పుడే ఏ సామాజిక వర్గానికైనా సమాజంలో గుర్తింపు లభిస్తుందనీ, ముఖ్యంగా ఆ సామాజిక వర్గానికి చెందిన యువత ఈ బాటలో పయనించా లని సూచించారు. కార్పొరేటర్ కుమార్ యాదవ్, బీఆర్ఎస్ నేత ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ మున్నూరు కాపులు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. రాష్ట్ర మున్నూరు కాపు అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ పుట్టం పురుషోత్తమ రావు మాట్లాడుతూ పటాన్చెరు మున్నూరు కాపు నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారోత్సవానికి విభిన్న పార్టీలకు చెందిన రాజ కీయ నాయకులు హాజరైనప్పటికీ ఎక్కడా ఎలాంటి పొరపాటు లేకుండా చక్కటి క్రమశిక్షణతో కార్యక్ర మాన్ని విజయవంతంగా నిర్వహించారని ప్రశంసించారు. ఇది మున్నూరు కాపుల కుల సంఘం సమావేశమే అయినప్పటికీ ఇతర సంఘా లను కూడా ఈ కార్యక్రమానికి ఆహ్వానించి సమా జంలో మాతో మీరు-మీతో మేము అనే ఒరవడి సృష్టించడం పట్ల హర్షం ప్రకటించారు. యువసేన, ఏంకే చేయూత, ఎంకే మహాలక్ష్మి తదితర కార్యక్ర మాలను ప్రకటించి రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచా రని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పుష్ప నగేశ్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే కుర సత్యనా రాయణ, మాజీ కార్పొరేటర్లు సపాన్ దేవ్, శంకర్ యాదవ్, రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ అధ్య క్షులు మణికొండ వెంకటేశ్వరరావు, గుండం రమేశ్, రామచంద్రారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రోటో కాల్ చైర్మన్ ఆదిత్య రెడ్డి, మిరియాల రాఘవరావు, లియాకత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

### మున్నూర్న కాపు సంఘం పటాన్‌చెరు నూతన పాలక మండలి..

**అధ్యక్షుడు:** నాయికోటి బోజయ్య, **ప్రధాన కార్యదర్శి:** ఉప్పరి రమేశ్ కుమార్, **కోశాధికారి:** గాదె మహేందర్, **ముఖ్య సలహాదారులు:** నర్రా భిక్షపతి, **గౌరవ అధ్యక్షులు:** మేకల బుచ్చయ్య, **గౌరవ సలహాదారులు:** యంజాల యాదయ్య, బాయికాడి పెంటయ్య, కాసాల శంకర్, నాయికోటి జీతయ్య, బాశెట్టి వెంకటేశ్, కార్యవర్గ సభ్యులు నర్సింగ రావు, నందిగామ కృష్ణ, తోడేలుగూడ మల్లేశ్, పోగాకు అర్జున్, నాయికోటి సత్యనారాయణ, జగ్గెరి విఠల్, గోపాల్దాస్ మల్లేశ్, బాశెట్టి మల్లేశ్, మైలారం శ్రీనివాస్, యంజాల శ్రీనివాస్, మేకల రాజు, పాతూరి లక్ష్మణ్, నర్రా చిరంజీవి, నర్రా వీరాస్వామి, నర్రా సుధాకర్, నాయికోటి జగదీశ్, నల్లాల శ్రీనివాస్, నాయికోటి రవి, మన్నె మోహన్, మేకల మహేశ్, గుమ్మడిదల శ్రీనివాస్, కొండలికి మల్లికార్జున్, పెద్దబావి శ్రీనివాస్, అల్లం ఎల్లిగడ్డ కృష్ణ, ఆకుల శ్యామ్ రావు, నాయికోటి శివ, మేకల దత్తాత్రేయ, **సహాయ కోశాధికారులు:** మేకల శివకుమార్, యాంజాల రాజేశ్, **ఉపాధ్యక్షులు:** కాసాల యాదయ్య, నర్రా రామారావు, గాదె సుధాకర్, మైలారం అశోక్, యంజాల మల్లేశ్, కొండకంచి భార్గవ్, **కార్యదర్శులు:** పసునూరి మురళి, మేకల జగదీశ్, మున్నూరి విక్రమ్, **సంయుక్త కార్యదర్శులు:** నర్రా సత్యనారాయణ, నాయికోటి సత్యం, రాయిని విఠల్, గాదె శ్రీనివాస్, ముత్యాల సంజీవ్, యంజాల రాకేశ్, ఉప్పరి అభిశేక్ కుమార్, **ప్రచార కార్యదర్శులు:** మల్లం పవన్, నాయికోటి శ్రీకాంత్.

**కేంద్ర ప్రభుత్వ కుల గణన నిర్ణయానికి మద్దతుగా తీర్మానం**

జనాభా లెక్కలతో పాటు బీసీ కుల గణన చేపట్టా లని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అభి నందిస్తూ మున్నూరు కాపు సంఘం పటాన్చెరు, తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం ఏకగ్రీవ తీర్మానం చేసింది. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ తీర్మానం చేసి సంపూర్ణ మద్దతును ప్రకటిస్తూ ప్రధాని మోదీ సాహసో పేత నిర్ణయాలను ఈ తీర్మానాల ద్వారా ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. అలాగే ఈ తీర్మానం ప్రతిని సంఘం ప్రతినిధులు బీజేపీ ఎమ్మెల్సీ అంజిరె డ్డికి అందజేసి ఆ తీర్మానం ప్రతిని కేంద్ర ప్రభుత్వానికి అందజేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

**ఎంకే చేయూత, ఎంకే మహాలక్ష్మి పథకాలకు శ్రీకారం**

కాగా పటాన్చెరు మున్నూరు కాపు సంఘం నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా ఆత్మీయ సమ్మేళనానికి పలువురు ప్రజా ప్రతినిధులు, కుల, ప్రజా సంఘాల నేతలు హాజరయ్యారు. ఈ సమ్మేళనంలో మున్నూరు కాపు సామాజికవర్గంలో పేదవారికి ఆర్థికంగా ఆదుకునే లక్ష్యంతో రూపొందించిన ప్రతిష్టాత్మక ఎంకే మహా లక్ష్మి, ఎంకే చేయూత పథకాలను ఆవిష్కరించారు. అలాగే, మున్నూరు కాపు యువసేన కార్యవర్గాన్ని ప్రకటించారు. కాగా, ఇటీవల పహల్గాం ఉగ్రదాడి దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని సమావేశంలో రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.

## పలకరింపులు

శ్రీ రమణా! నువ్వన్నట్లు
ఒక్కోసారి మాటతో పనేమిటనిపిస్తది
మాట్లాడవలసిన వాళ్లతో మాట్లాడకపోతే
భరించలేని నిశ్శబ్దమొకటి
నన్ను అతలాకుతలం చేస్తుంది!

పొద్దున్నే
ఇష్టమైన వాళ్ళు పలకరిస్తే
నా వెనుకొక వెలుతురు పురివిప్పుతుంది
తరగని ఉత్సాహమొకటి ఉరకలేస్తుంది!

అవి నేను రాసిన నాలుగక్షరాలే
పత్రికలో ప్రత్యక్ష్యమై పొద్దున్నే
కొత్తగా పరిచయం చేసుకున్నప్పుడల్లా
ఒక సమూహంలో తిరుగాడుతున్న భావన!

ప్రతి వ్యక్తి జీవితంలో
ప్రభావం చూపిన వాళ్ళు ఒకరిద్దరుంటారు
రోజూ ఆప్యాయంగా పలకరిస్తుంటే
ప్రేమగా తలనిమురుతున్నట్లు ఉంటది!

లోపల గాయాలెన్నో సలుపుతున్నా
శ్రేయోభిలాషి ఎలా ఉన్నవ్ కోట్లా! అంటే
మారం చేస్తున్న గాయాలన్నీ
మానుడు ముఖం పడతాయి!

అన్ని రోగాలకు
మందులే అక్కరలేదు
ఒక చిరునవ్వు ఒక పలకరింపు
కలిసినప్పుడు ఒక కరచాలనం అంతే!

ఎవరిద్దరి మ్యనా
ఏమన్నా మిగిలిపోతాయంటే
ఏమీ ఆశించని పలకరింపులు
ఎన్నటికీ మాసిపోని జ్ఞాపకాలు!!

**- కోట్ల వెంకటేశ్వర రెడ్డి**
440233261

# పేడ గత్తం

**గల్పిక**





సీత మావా! సీత మావా! అని పిలుచుకుంటూ సీతయ్య కల్లం వైపు వెళ్ళాడు గోపీ.

ఏరా! గోపి ఇలా వచ్చినావు? ఏటి సంగతి? అని సీతయ్య పలకరించాడు. ఏంలేదు మావా! మా ఇంటెనక కాలీ జాగాలో మొక్కలెయ్యాలనుకుంతన్నాను. అందికే నీకాడకి వచ్చినానని అన్నాడు. నువ్వు మొక్కలేత్తే నా అవుసరమేటిరా? అని సీతయ్య అన్నాడు.

ఏంలేదు మావా! నానేసిన మొక్కలు ఏపుగా పెరగడానికి పేడ గత్తం అవుసరమైంది. నీ పెంటకుప్పలో పేడ గత్తముంటే ఇయ్యుమావా! అని అడిగాడు గోపి. గత్తం ఒట్టినే ఇవ్వక్కర్నేదు మావా! ఎంతైతే అంత డబ్బులిత్తాను. అలా అనేసరికి ఒరే గోపి నాను డబ్బులికి అమ్ముతానే(టాఅసలు గత్తం నా కల్లంలో ఉంతేకదా! నీకు ఇవ్వడానికోఅమ్మడానికోఔన్రా గోపీ! ఇప్పుడు ఒవుల్రా పేడ కూడేత్తన్నారు? మా సిన్నప్పుడులా పసివుల ఎనకాతల ఎల్లి ఒవుల్రా పేడ కోసం పోటీలు పడతన్నారు? ఆ రోజులు ఎప్పుడో పోనాయిరా! బాబూ. అందికేన్రా రోడ్లు మీద ఎక్కడ సూసినా యేస్టుగా పేడ కనబడతందిరా.

సరేలా మావా! ఏరేవాల్లను అడగతానని గోపీ అనీసరికిఇంతలో అరంజోతమ్మ రావడం సూసిన సీతయ్య, ఏదో గేపకం వొచ్చి ఇలా అన్నాడు. ఒరే గోపీ! మీ బంగారి బావు ఆలావిడి మీ అరంజోతి పిన్నమ్మ వత్తందిరా! దాన్నడుగురా! ఆలు పేడ గత్తం కూడేత్తన్నారు. ఓహో అలాగా మావా! సరే మా పిన్నమ్మనే అడగతానని గోపీ అన్నాడు.

అలా వత్తన్న అరంజోతి పిన్నమ్మ దగ్గిరకి గోపి ఎల్లి పేడ గత్తమడిగాడు. ఇంకా బంగారు బావు ఎలా ఉన్నాడే పిన్నీ! అని కూడా పలకరించాడు. అయ్యా గోపీ, మీ సినబావు ఎప్పుడూ తాగేసి తొంగోడమే(నానేనే అలా గూనీడుస్కొని కల్లంకాసి వత్తాను. కంపాకర్రా ఏరతాను. పేడాపొట్టూ కూడేసి పెంట కుప్పలోకి తోత్తాను. అందికే మా దగ్గిర పేడ గత్తముందిరా. నీకెంత కావాలంతే అంతిత్తాన్రా గోపీ! అని అరంజోతమ్మ అంది. దాన్కి గోపీ ఉబ్బితబ్బిబ్బై గొప్పైపోయాడు.

అయ్యా! గోపీనాకు తెలకడుగుతున్నాను. ఈరోజుల్లో నీలాటి సదువుకున్నోల్లు మొక్కలికి పేడ గత్తం ఎయ్యడమేట్రా? యూరియా, డిఏపీ లాటివెన్నో వొచ్చాయి కదరాఅవును పిన్నీ ఎన్నో వొచ్చాయిగానీ, మల్లా పాత పద్ధతులే పాటించడం మామూలయ్యింది. దాన్నే సేంద్రీయ వ్యవసాయమంతారని గోపి ఇడమరిచి సెప్పాడు.

పిన్నీ! ఈ పేడ అలాంటిదిలాంటిది కాదు. ఈ మద్దిన ఓ కాలేజీ పినిసిపాలొకలు ఆవు పేడను గది గోడలకి రాత్తే, ఏసీలు-కూలర్ల యెయ్యడంకన్నా గది సల్లగా ఉంతాదని సెలవిచ్చింది. అంతటితో ఊరుకోక తరగతి గదంతా పేడ రాసేసింది. దాంతో ఆ కాలేజీలో కొంతమంది కుర్రోల్లకు కోపమొచ్చి ఆమె రూంకెల్లి గోడలకి పేడ రాస్రారు. మేడంమీరు పెద్ద పెద్ద సదువులు సదువుకున్నోల్లు. మీరే ఇలాటి మూఢనమ్మకాలు జనమీదకి ఎగతొయ్యడమేటని? గట్టిగా నిలదీశారు. మేడంమీరు ఇక నుంచీ ఏసీ గ్రటా వాడకూడదు. వాడితే, మీ ఇంటిక్కూడా మేం ఒచ్చి పేడ రాత్తామని సెప్పి వాల్లంతా గోలగోల సేసేసారు. ఈ విసయం దేసమంతా పాకిపోయి మరింత గగ్గోలయపోయింది. ఓహో అలాగా గోపీఅని అంటుండగా దగ్గిరలో ఉన్న సీతయ్యా ఈల మాటలిని అక్కడికొచ్చాడు. ఔన్రా గోపీ! నువ్వు అలాగంతన్నావు గానీ, నా సిన్ననాటి రోజుల్లో ఈ పేడతోనే ఇల్లూ వాకిలి అలికేవారురాఆరోజుల్లో అందరమూ పురిల్లో, మిద్దిల్లులోనో బతికేవాల్లం. అపుడందరం మట్టిగోడలకి, మట్టినేలకి పేడతోనే అలికేవాల్లం. అయితే ఇల్లు సల్లగుంతాదని అలా అలికేటోల్లుకాదు. వాసాలకీ-దూలాలకు, తలుపులికీ-దువ్వారాలకీ సీమలు-సెదలు పట్టకుండా ఉంతాయనీసి. ఇంకా గోడలు, నేల బీటలుదేరకుండా ఉండటానికి అలా పేడతోని వారానికో, నెలకో అలకీసి ఎర్రమన్నో, జేగురో! రాసి అందంగా ఉంచేటోల్లు ఆడోల్లు. అవి పేద అమాయకపు రోజులురా! ఏది సేసినా దానికో పరమార్థముండేదని సీతయ్య అన్నాడు.

ఔనౌను గోపీ! మా సీతన్న సెబుతుంటే నాకూ గేపకం వత్తన్నాయి ఆ రోజులు. కానీ ఈలేటి ఈ సిమ్మెంట్ గోడలకి ఆవు పేడ రాసుకుంతే ఏసీలు, కూలర్లు అక్కర్నేదని సెప్పడం మరీ ఇడ్డూరమేనని ఎనకపాట పాడింది అరంజోతమ్మ.

అంతటితో ఆగక ఇంకా మరింత అమాయకంగా అరంజోతమ్మ కళ్లగరేత్తూసెప్పే టోళ్ళకి ఇనేవాళ్ళు ఎప్పుడూ లోకువేరా. ఏటైనా సెపుతారు. మరి కొన్నాల్లు పోతే అసుద్దం రాసుకుంతే, జబ్బులు తగ్గతాయంతారని ఎటకారంగా అంది. గోపీఎంటనే అందుకొని సైన్స్ కి సాద్దెం కానిది లేదు పిన్నమ్మా. సైన్స్ ఏదైనా సెయ్యగలదు. పిన్నీఈ మద్దిన కొత్త వైద్దిమొకటి వచ్చిందట. అదేటో తెల్సా! ఆరోగ్గింగా ఉన్న మనిసి మలాన్ని రోగి కడుపులోకి పంపి, ఆ రోగి రోగం తగ్గిత్తారట. కొన్నాల్లకి బ్లడ్ బేంకుల్లాగా స్టూల్ బేంకులు కూడా వత్తాయి పిన్నీ. దానికి అరంజోతమ్మ ఇది మరీ ఇసిత్రంగా ఉందిరా గోపీ, అని ముక్కున ఏలేసుకొని అంది. దానికి సీతయ్య లేదమ్మీ, సైన్స్ అంతే ఏటనుకుంతన్నావు? ఏ పదార్థాన్నైనా మనకుపయోగపడేలా సెయ్యగల దన్నాడు. ఔను పిన్నీసైన్స్ దేన్నైనా రుజువులతో నిరూపించగలదు. మనమందరం సైన్స్ మీదే ఆధారపడాలి. తప్పితే ఈ మూఢ నమ్మకాల మీద కాదని గోపి క్లాస్ పీకాడు.

పోనీ లేరా గోపీ! ఆటూసెందుకుగానీనీకు పేడ గత్తం కావాలన్నావు. రేపు తెల్లారి బండోబక్కో మా కల్లానికి పంపు. నీకు నచ్చినంత తోలుకుపోరా! అని సెబుతూ బుర్రమీద బుట్టొట్టుకొని పొలం కాసి అరంజోతమ్మ ఎల్లిపోయింది.

**- పిల్లా తిరుపతిరావు**
7095184846

# వెలుగు పూల కాంతులు



రాబర్ట్ ఫ్రాస్ట్ పొయెటిక్ ఫిలాసఫీని ఇష్టపడి శ్రీశ్రీ సినారే తిలక్ అలా ఫ్రాస్ట్ దాకా కవిత్వాన్ని అభిమానంతో చదివి గత కొన్ని సంవత్సరాలుగా రాసుకున్న కవిత్వాన్ని, ఆంగ్ల అధ్యాపకులు డాక్టర్ ఎస్వీ రమేష్ కుమార్ వెలువరించిన కవితా సంపుటి 'వెలుగుపూలు' వీటిని చదువుతున్నప్పుడు స్వాధ్యాయంతో కవిత్వాన్ని పండించుకున్న కవితల్లో మాధుర్యం, వాటిలోని భావుకత, పద చిత్రాలు చుట్టూ జరుగుతున్న సామాజికాంశాలకు తనలోని కవి స్పందనగా చక్కనైన కవితలుగా మలిచారు రమేష్ కుమార్. ఇందులోని శీర్షికలు- ఇంటి నుండి లభించే మమతానురాగాల నుంచి సమాజంలోని మంచి చెడ్డలపై తన అవగాహన, చేతనలను హృద్యమైన కవితా ఖండికలుగా రచించగా పలు సందర్భాల్లో అవి ప్రత్యేక గుర్తింపు, ప్రశంసలు అందుకున్నాయి. 'మనసనే ఆలోచనల గాదెలో/ మేలిమి విత్తనాలు వెతికి పట్టి/ కలమనే హలంతో/ ఆలోచన విత్తనాలు నాటడం/ లేలేత మొలకలకు తేట తెలుగు నీళ్ళు పెట్టి/ అనవసరపు కలుపు తీసి/ ప్రాసయనెడి ఎరుపు వేసి/ సాహితీ వ్యవసాయాన్ని' తాను చేస్తున్నట్లు సంపుటి ఆరంభంలోనే ఈ కవి చెప్పుకున్నారు. 'మా నట్టింటి కుంజమ్మ' కవితలో నానమ్మను కులదైవం, కులతిలకం, కులదీపంగా' ఆ కవితలో ఆవిష్కరించారు. అమ్మ గురించిన కవితలో 'అంతులేని మమకారం/ అనంతమైన అభిమానం/ హిమాలయ మంత త్యాగం/ అన్నీ కలిస్తే' అమ్మ అంటారు. 'నాన్న చిన్నప్పుడు వేసిన శిక్షలు/ ఇప్పటి క్రమశిక్షణా యుత జీవితానికి మూలం/ అని తెలుసుకొని తన జీవితాన్ని చెక్కిన శిల్పిగా/ నాన్నకు ఏమిచ్చి రుణం తీర్చగలం?'అన్నప్పుడు పాఠకుడు కూడా చేతులు జోడించి నాన్నకు జోతలు చెబుతాడు. 'గురువు' అన్న కవితలో 'వెలుగు వేటకు వెళుతున్న విద్యార్థికి/ గెలుపు బాటను చూపించే/దివిటీ గురువు' అన్న వాక్యాలతోనే ఆకట్టుకుని.. ఎందరి జీవితాల్లోనో/ దీపాలు వెలిగించి/ వారు నక్షత్రమై మెరిస్తే/ ఆనందించే అల్పసంతోషి గురువు'అని ఓ గురు పూర్ణిమ సందర్భంగా రాసిన కవితలో చక్కని అభివ్యక్తితో రసార్ద్రం చేశారు కవి.

మరో కవితలో 'తరగతి గది నా వ్యవసాయ క్షేత్రం/ వెలుగు పూలు పండించడం నాకు ఎంతో ఇష్టం/ అంటూ తన వృత్తిపట్ల నిబద్ధత, అంకితభావాన్ని ప్రకటిస్తారు. ర్యాగింగ్ భూతానికి భయపడి/ ప్రేమ పేరుతో వేధింపబడి/ పెళ్లి పేరుతో వంచింపబడి/ గడప దాట జంకుతున్న తోబుట్టువుల/ సిగలో తురుముతా/ శ్రీ శ్రీ కిరణాల్ని/ తిరగబడి పోరాడే తత్వాన్ని/ అంటూ.. 'బానిస బతుకుల విప్లవ శంఖం/ వెలుగు వైపుకు మహాప్రస్థానం/ మనిషి గెలుపుకు మరో ప్రస్థానం' గా చెబుతారు. 'దేశం కోసం' అన్న కవితలో 'నీ విధిలో నీ ధర్మం/నీతి న్యాయం సత్యం ధర్మం/ నీవిధిలో మరవద్దు' అంటారు. 'బతికించే చదువు ఎక్కడ' అంటూ చదువు కార్ఖానాల్లో/ దవాఖానాల్లో /ఫ్యాన్లు ఉరికంబాలు కావడం కాదు/ మన కాళ్లపై నిలబెట్టి బ్రతికించే/ చదువును అందిద్దాం' అంటారు. 'మగువా నీకు వందనం' అన్న కవితలో 'భర్త గారి విసుగు/ పిల్లాడి ఏడుపు/ మామ గారి సణుగుడు/ అత్తగారి మూతి విరుపు/ అన్నింటికీ ఒకే నీ ఆయుధం/ చిరునవ్వే నీ సమాధానం/ అందాన్ని భర్త ఆనందం కోసం/ ఆరోగ్యాన్ని పిల్లల శ్రేయస్సు కోసం/ జీవితాన్ని కుటుంబా అభివృద్ధి కోసం/ త్యాగం చేస్తున్న మగువా! నీకు వందనం'అంటారు. 'నిద్రపోతున్న పిల్లల సాక్షిగా/ పెద్దమనుషులు లేని పంచాయితీలో/ చర్చించుకుని సర్దుకుపోతే/ ప్రతి ఇల్లు అవుతుంది ఓ ఆనంద




నిలయం' అంటూ దంపతుల మధ్య మానసిక దూరం తగ్గించుకునే మార్గం చూపుతారు కవి. తాటి, చెట్టు జామ చెట్టును సరి పోల్చి 'ఎడారిలా ఎవరికీ ఉపయోగపడని/ ఎత్తైన తాటి చెట్టులా బతికే కన్నా/ సెలయేటిలా పదిమందికి ఉపయోగపడే/ జామ చెట్టు బతుకు మిన్న' అంటారు రమేష్.

'కరిగిన కల' శీర్షిక గల కవితలో 'సెలవుల్లో మా పల్లెకెళ్ళి రావాలి/ నా కలల లోకంలో తిరిగి రావాలి/ బతుకు వేర్లను తడిమి రావాలి/ ఎగుదలకు మెట్లుగా నిలిచిన ప్రతి గుండెను ఓసారి మొక్కి రావాలి/ పల్లె మంచిని పట్నానికి పంచి/ వెలుగుపూలను సాగు చేయాలి' అని తీర్మానించుకుంటారు. 'సమతా పుష్పాలు' కవితలో విడిపోదామని చిన్నోడు/ కలిసుందాం అని పెద్దోడు/ విభజన పాలికేక ఓవైపు/ బిడ్డల గొడవ మూలంగా బోరుమంటుంది కన్నతల్లి/ నిస్వార్థం కలివిడితనం/ మంచితనపు విశాల భావం/ కలిసి ఉండడానికి కావాలోయ్/ అని సామరస్య పూర్వక సందేశం ఇస్తారు. 'అమరావతి అమరం అజరామరం' అన్న కవితలో 'తెలుగువారి ఆశల నెలవై/ భవిష్యత్తు అవకాశాలకు కొలువై/ తెలుగు నేల జీవనాడివై/ కావాలి నీ చరిత్రలో నీ కీర్తి అజరం అజరామరం/ అని కీర్తిస్తారు. 'పుస్తకాలు' కవితలో 'వాటికి పంచడం తప్ప తెంచడం తెలియదు/ నిలబెట్టడం తప్ప కూల్చడం తెలియదని/ కితాబిస్తారు. 'మానవత్వాన్ని బతికించమనే' కవితలో 'చెవులు సెల్ఫోన్లో పెట్టి/ కళ్ళు టీవీలో పెట్టి/ తలలు కంప్యూటర్లో పెట్టి/ మనసును మరో గ్రహం పైకి పంపేసి/ టెక్నాలజీ వరదలో కొట్టుకుపోతున్న/ మనిషిని చూసి- మంచితనమే సువాసన హృదయ పుష్పానికి/ తోటి వారిని ప్రేమించు, మానవత్వాన్ని బ్రతికించమని/ వేడుకుంటారు. 'ఆశ నిరాశల మధ్య రైతు' కవితలో... మదిలో వాన రాకకై నిరీక్షిస్తూ/ రాలిపడేవి ఆ రెండు.. వాన చుక్కలు కాదు/ ప్రాణదాత కన్నీటి చుక్కలు/ ఎండిపోతున్న పంటను చూసి/ కనికరం లేని దేవుడిని తలచి/ చెదిరిన తన కలలను చూసి/ కరిగిన తన ఆశలను తలుచుకొని/ పురుగుమందు డబ్బాతో/ స్నేహానికి సిద్ధమైపోయాడు/ బాధ్యతల్ని పొలం గట్టుపై జాగ్రత్తగా పెట్టి/ అంటూ వాపోతారు.

చివరగా ఐదు చిట్టి కవితలు- మధ్యతరగతి బతుకు, దారితప్పిన ఆప్యాయత, ఆలోచనా పక్షులు, అక్షరామృతం, అడ్డదారి- అన్న కవితల్లో 'అడ్డదారులు ఎప్పుడు దగ్గరి దారే/ ఆకర్షణీయంగా కనిపిస్తుంది/ కానీ ప్రమాదాలే, పాముల్లా పొంచి ఉంటాయి జాగ్రత్త/ అని హెచ్చరిస్తారు. పొట్టి కవితలంటూ 'యమభటులు, ఆలోచనల ప్రవాహం, తెలుగు- ఆంగ్లం, అద్దం, అబ్బ.. ఎంత వేడో!. అద్దం కవితలో 'తెలుగు తల్లి వంటిది/ ఆంగ్లం ఆలి వంటిది/ తల్లి మనసు నింపుతుంది/ ఆలి కడుపు నింపుతుంది/ అంటారు. 'అమ్మ కొంగు' కవితలో 'ఎండకు ఎండిపోకుండా/ వానకు తడిసిపోకుండా/ నన్ను ప్రేమగా కాపాడుకున్న/ అపురూపమైన గొడుగు/ అమ్మ చీరకొంగు/ నా జీవన పరుగు పందానికి/ పచ్చ జెండా/ అని ముగిస్తారు.

చిట్టచివరి కవిత 'తొలికోడి కూత' కవిత చివరి పాదంలో.. 'ఇంటర్నెట్లో దారితప్పి/ ఫేస్బుక్లో ఇరుక్కుపోయి/ వాట్సాప్ లో జోగుతున్న మనిషికి/ ఏదో చెప్పాలని గొంతు చించుకుంటోందని/ అర్థవంతమైన వ్యాఖ్యానం చేస్తారు.

అమ్మానాన్నలకు అంకితం ఇచ్చిన ఈ పుస్తకాన్ని 'అచ్చంగా తెలుగు' ప్రచురణగా వెలువరించిన డాక్టర్ ఎస్వీ రమేష్ కుమార్ 'వెలుగుపూలు' కవితా సంపుటి, శీర్షికలోనే కాదు, సంపుటిలోని అనేక కవితల్లో ఆ శీర్షికని సార్థకం చేశారు.

**- మల్లేశ్వర రావు ఆకుల**
79818 72655

# అరుణతార రామారావు



తెలుగు నేలలో సాంస్కృతిక రంగంలో చెదిరి పోని చిరస్మరణీయ మైన తనదైన ముద్ర వేసిన ప్రజా గాయకుడు, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపక సభ్యులు అరుణోదయ రామారావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా ఆలూరు మండలం ములగవల్లిలోని దళిత కుటుంబంలో 1955 జూలై 1 నాడు జన్మించారు. ఆయన అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో బి.ఏ చదివారు. చిన్ననాటి నుండే సాంస్కృతిక రంగంపై ప్రత్యేక ఆసక్తి ఉన్న రామారావు తండ్రితో కలసి పౌరాణిక నాటకాలు



ప్రదర్శించారు. కమ్యూనిస్టు యోధుడు,సి.పి.ఐ (ఎం-ఎల్)నాయకుడు చండ్ర పుల్లారెడ్డితో రామారావుకి ఏర్పడిన పరిచయం క్రమంగా ఆయన సాంస్కృతికోద్యమం వైపు నిలబడేలా చేసింది.

అరుణోదయ రామారావు అనంతపురంలో డిగ్రీ చదువుతున్న రోజుల్లో కళాశాలలో జరిగిన కార్యక్రమంలో భాగంగా పాడిన పాటకు ఘంటసాల సైతం మంత్రముగ్ధుడు అయ్యారు. ఈ నేపథ్యంలో కె.వి.రెడ్డి దర్శకత్వంలో 'మర్యాద రామన్న' సినిమాలో 'చెబితే చాలా ఉంది' అనే పాటను రామారావు చేత పాడించి రికార్డు చేయించారు. కాని ఆ సినిమాలో మాత్రం ఎస్.పి. బాల సుబ్రమణ్యంతో పాడించిన పాటను పొందు పరిచారు.

'మనం పాడాల్సింది సినిమా పాటలు కాదు. పీడిత జన విముక్తి కోసం పాటలు పాడాలి' అని చండ్ర పుల్లారెడ్డిని విపవోద్యమం వైపు నడిపించారు. రామారావుని వెతుక్కుంటూ ఎన్నో కమర్షియల్ సినిమాలకు అవకాశాలు వచ్చినప్పటికీ ఆయన తిరస్కరించారు. అంతిమంగా ఆయన ప్రజా పాటల వైపే మొగ్గు చూపారు. 'అరుణోదయ రామారావు తాను తీసుకున్న గట్టి నిర్ణయానికి కట్టుబడి ఆ దిశగా ముందుకు సాగి అంతే నిబద్ధతతో ఆచరించిన విధానం ఎందరికో స్ఫూర్తినివ్వడమే కాకుండా ఆదర్శంగాను నిలిచింది.

అరుణోదయ రామారావు 1973 లో 'పల్లెటూరి కూలి రైతానీ పిల్లా జల్లా చల్లగా ఉన్నారా' అనే పాటను మొదటి సారిగా పాడాడు. 1974 లో విరసం మహాసభల సందర్భంగా కానూరి కానూరి వేంకటేశ్వరరావుతో రామారావుకు పరిచయం ఏర్పడింది. ఆయన శిష్యరికంలో సాంస్కృతిక రంగంలో అంచలంచలుగా ఎదిగారు. అరుణోదయ రామారావు అఖిల భారత సాంస్కృతిక కళాకారుల సంఘం కన్వీనర్‌గా,అరుణోదయ సాంస్కృతిక సమాఖ్యకు కార్యదర్శిగాను సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించారు. ఎమర్జెన్సీ సమయంలో 1977 లో అరుణోదయ రామారావు అజ్ఞాత జీవితాన్ని గడిపారు. ఎమర్జెన్సీలో ఎన్‌కౌంటర్ అయిన రామనరసయ్య స్మారకంగా 'అన్నా అమరుడా రామనర్సయ్య', 'అడవి ఏడ్చింది పెద్దన్న ఏడని' వంటి పాటలను ఆయన పాడి ప్రజల్ని చైతన్యపరిచారు. వీరగాథలు, విప్లవ వీర చరితలు, శ్రీకాకుళ గిరిజన పోరాట పాటలు, గోదావరిలోయ ఉద్యమ పాటలను ఆయన ఊరు-వాడలు తిరిగి పాడారు. అరుణోదయ రామారావు తన పాటలతో ప్రజల్ని ఉర్రూతలూగించారు. తెలంగాణ మలిదశ పోరాటంలోనూ ఆయన తనదైన శైలితో ప్రజా పాటలలో ఉద్యమాన్ని ఉవ్వెత్తున చైతన్యపరిచాడు. ప్రతి పాటకు సొంతంగా బాణి కట్టి శ్రామిక జనావళి సమస్యల విముక్తి కోసం అరుణోదయ రామారావు చేసిన సాంస్కృతిక సేవ అనన్యసామాన్యం. రామారావు 2019 మే 5 నాడు మరణించినను ప్రజా పాట ఉన్నంత కాలం ఆయన ప్రజల గుండెల్లో ప్రతిధ్వనిస్తూనే ఉంటారు. అంతిమంగా 'ఆయన తరతరాలుగా, యుగయుగాలుగా సాంస్కృతిక రంగంలో సరికొత్త ప్రజా గాయకుడు గాను అరుణతారలా సజీవంగా వెలుగొందుతూనే ఉంటారు'.

**( మే 5 అరుణోదయ రామారావు 6 వ వర్ధంతి )**

**- జె.జె.సి.పి. బాబూరావు**
94933 19690

# ప్రముఖ ద్విభాషా రచయిత అమృత్ లాల్ వేగాద్



గుజరాతీ భాష భారతదేశంలో అధికారికంగా గుర్తింపు పొందిన భారతరాజ్యాంగంలోని 22 షెడ్యూల్ భాషలలో గుజరాతీ ఒకటి. గుజరాతీ సాహిత్య చరిత్ర క్రీ.శ. 1000 నాటిదిగా అంచనా.ఇది ఆనాటి నుండి నేటి వరకు అద్భుతమైన వికాసదశలో ఉన్నది. రాజవంశం పాలకులనుండి ఎలాంటి ఆదరణగానీ ఎటువంటి పోషణ లేదు. అయితే సాహిత్య కారులు,స్వరకర్తలే ఈ భాషా వికాసానికి గొప్ప పోషకులుగా బతికిన ప్రత్యేకత దీనిది. గుజరాత్ విద్యా సభ, గుజరాత్ సాహిత్య అకాడమీ మరియు గుజరాతీ సాహిత్య పరిషత్ గుజరాత్ ఆధారిత సాహిత్య సంస్థలు గుజరాతీ సాహిత్యాన్ని ప్రచారం చేశాయి. ప్రకృతి, పర్యావరణ సమతుల్యం పై సాధికారంగా కదిలిన కవి,యాత్రా సృజన కలం అమృత్ లాల్ వగాడ్. సొంత బాణి, సొంత వాణితో కదంతొక్కిన గొప్ప గుజరాతీ కవి,రచయితైన వగాడ్ ప్రకృతి ప్రేమికుడు,నర్మదానది సంరక్షణలో మానవీయతను చూపించారు. పర్యావరణ అసంతులన విషపుకౌగిలి మనిషి మనుగడను నదినీ నదీపరీవాహక ప్రాంతాన్నీ కలుషితం చేయడం చూసి ఓ కవిగా స్పందించారు.నర్మదా నదిని కాపాడుకునే ఒక విధమైన శాంతిగీతం.నర్మదా బచావో ఆందోళన్ వంటిదే. కవి మనసంతా నర్మదా నది చుట్టే తిరిగేది.మనిషి ఆలోచన సృజన కూడా నర్మదా నదితోనే పెనవేసిన బతుకు ఊట.

పరిక్రమతో అమృత్‌లాల్ వగాడ్ నదితో నడుస్తూ నడిపించాడు. నర్మదానది వెంట నడుస్తూనే నదిపై రచనలు చేశాడు. త్రిముఖ వ్యూహాత్మక చిత్రమే కవి శిల్పం లోని సౌందర్యతత్త్వం.

గుజరాతీ సాహిత్యంలో ప్రసిద్ధకవి రచయిత అయిన అమృత్ లాల్ గొప్పహిందీ రచయిత, మంచి చిత్రకారుడు కూడా. ఆయన కచ్ ప్రాంతంలోని మధాపార్‌లో అక్టోబర్ 3,1928లో జన్మించారు. అమృత్ లాల్ శాంతినికేతన్‌లోని విశ్వభారతి విశ్వవిద్యాలయంలో విద్యాభ్యాసం చేశాడు. 1948 నుండి 1953వరకు నందలాల్ బోస్ వంటి సమర్థులైన గురువుల శిష్యరికంలో ప్రకృతిని ప్రేమించడం దాని అందాలను అభినం దిస్తూ గొప్ప రచనలు చేయడం నేర్చుకున్నాడు. జబల్ పూర్ వచ్చిన అమృత్ లాల్ ఫైన్ ఆర్ట్స్ కాలేజీలో టీచర్‌గా పనిచేశాడు. ఆయన నీటి రంగుల పేయింటింగ్ లో శిక్షణ పొందాడు కానీ నూనె రంగాల్లోనే పేయింటింగ్ చేశారు. శాంతినికేతన్ విద్యార్థిగా ప్రాజెక్టు వర్క్ కోసం 1968లో ఆయన రాసిన రచన 'ఇంటర్‌డ్యూసింగ్ అహింస టుది బ్యాటిల్ ఫీల్డ్' (యుద్ధ భూమి కి అహింస పరిచయం)అనే శీర్షికతో గాంధీ-గంగా పుస్తకం లోని సృజన ప్రసిద్ధమైనదిగా మిగిలినది నేటికీ. గొప్ప ప్రకృతి ఆరాధ్య సృజనకారుడుఅయిన అమృత్ లాల్ జూలై 6, 2018న తన 89వ యేట జబల్‌పూర్ లో కన్నుమూశారు.



అమృత్‌లాల్ వేగాద్ తొలి గ్రంథం'నర్మదా-రివర్ ఆఫ్ బ్యూటీ'(నర్మదా అందాల నది). ఆయన రచనలల్లో చాలా పేరెన్నికగన్నది. హిందీలో రాసిన 'నర్మదాకీ పరిక్రమ' ఎంతో ముఖ్యమైనది.ఇది 1977లో ఆయన 49 యేండ్ల వయసులో మొదలు పెట్టి 1999లో తన 71 యేండ్ల వయస్సులో నదిపై చివరి పరిక్రమను చేశారు.

ఈ ప్రయాణాలన్నింటిలోనూ ఆయన భార్య తోడుగా ఉండి ఆ బరువు బాధ్యతలను స్వయంగా మోసింది. ఇది నర్మదానది దాని అంతరంగభాషా తరంగాలను మన ముందుంచింది. పర్యావరణ కోణంలో ఇది గొప్ప కృషిగా చరిత్రలో నిలిచింది.ఇంకా ఆయన కలంనుంచి వచ్చిన గుజరాతీ సాహిత్య సృషి. 'సౌందర్యారిణి నది నర్మద' అనే యాత్రాకథా సాహిత్యం,'పరిక్రమా నర్మదా మైయాని' అనే గ్రంథాలు రాశారు. ఒక నది యాత్ర చేస్తూ రాసిన గొప్ప రచనగా కూడా చరిత్రలో మిగిలింది. ఆయన ఎన్నో జానపద కథలు, వ్యాసాలు గుజరాతీ భాషలో రాశారు. ఇతర గ్రంథాలైన 'అమృతస్య నర్మద','తీరేతీరేనర్మద'వంటివి కలవు. ఈ గ్రంథాల న్నింటినీ ఆయన స్వయంగా గుజరాతీలో రాశారు. అవి బెంగాలీ,మరాఠీ,ఇంగ్లీష్ వంటి భాషల్లోకి అనువాదమయ్యాయి.అమృత్ లాల్ వేగాద్ సాహిత్య సృష్టిలోని ప్రత్యేకత,విశిష్టత మరే సృజనకారునిలోనూ కనిపించవు. ఆయన స్వయంగా నర్మదా నది ఒడ్డున పాదయాత్ర చేస్తూ దానినుండి పొందిన అనుభవాలు అనుభూతులు ఆధారంగా రాశారు. దీన్ని మూడు దశాబ్దాల కాలంపైగా చేశారు. వారు అమర్ కంటక్‌లో నర్మదా మూలస్థానం(Origin) నుండి భరూచ్ దగ్గర సముద్రంలో చివరగా కలిసే (End point) దాకా నడిచిన కవి. ఇదొక కొత్త ఒరవడి. ఆకుపచ్చ నారు మడి కూడా. ఇలాంటి కృషిని కృతిని ఏ హృదయమైనా అభినందించకుండా ఉంటుందా మరి. ఆయన ప్రయాణకాలంలో తను పుస్తకాలు స్వయంగా తయారు చేసిన స్కెచ్‌లు,కొల్లేజ్‌లతో అలంకరించారు. వివిధ కళాప్రదర్శనలో ఈ కళాఖండాలన్నీ విస్తృతంగా ప్రదర్శింపబడినవి

అమృతలాల్ వేగాద్ 2004లో గుజరాతీసాహిత్య అకాడమీ అవార్డ్ సౌందర్యాని నది నర్మద (యాత్రా కథ)కు అందుకున్నారు.వివిధ రచనలకు రాష్ట్రపతి అవార్డ్, మధ్యప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డులు వచ్చాయి. హిందీలో రాహుల్ సాంకృత్యాయన్ అవార్డు కూడా వచ్చింది. అమృతలాల్ వేగాదే గొప్ప పర్యావరణవేత్తగా కూడా ప్రసిద్ధ చెందారు.మధ్యప్రదేశ్ జీవనది నర్మదా నది మరి ఇతర నదుల కాలుష్య సమస్యలను మనిషిగా కవిగా ఎలుగెత్తారు. ఆయన నర్మద సమగ్ర అనే స్వచ్ఛంద సంస్థకు అధ్యక్షులుగా పనిచేశారు.ఈ సంస్థ నదుల కాలుష్యానికి వ్యతిరేకంగా పనిచేసే సంస్థ.

అమృతలాల్ వేగాద్ బహుముఖ సామాజిక సేవలు శ్లాఘనీయం. ప్రకృతి పట్ల నది పట్ల గల ప్రేమ రమణీయం. మరి రచయిత, కవిగా సాహిత్య సేవలు చిరస్మరణీయం. త్రివిధ కళల త్రివేణీ సంగమం అమృతలాల్ వేగాద్.

**- డా.టి.రాధాకృష్ణమాచార్యులు**
9849305871

# 128 కోట్ల రూపాయలతో మధిర పట్టణానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం

## భూమి పూజ చేసి పనులను ప్రారంభించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు



**మధిర, మే 4(మనం న్యూస్):** మధిర పట్టణంలోని వైయస్సార్ విగ్రహం సమీపంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదివారం భూమి పూజ నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ మధిర పట్టణంలో అండర్ డ్రైనేజ్ ఏర్పాటు కావాలన్నా ప్రజల చిరకాల కోరిక నెరవేర్చడానికి రూ.128 కోట్లు మంజూరు చేయించి పనులు ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. మధిర పట్టణంలో ప్రజలకు మెరుగైన మౌళిక వసతులకు కల్పనకు ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మధిర పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ప్రాజెక్టు నిర్మాణాన్ని 128 కోట్లతో చేపట్టామని, వీటికి తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పోరేషన్ ద్వారా నిధులు సమ కురుస్తున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లో భాగంగా 99.56 కిలో మీటర్ల మేర సీవరేజ్ పైప్ లైన్, 6 వేల 638 గృహాలకు కనెక్షన్, 4 సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లను నిర్మిస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. పాత డంపింగ్ యార్డ్ వద్ద రాయపట్నం రోడ్డులో 5 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి, మడుపల్లిలో 0.9 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి, మధిర లేక్ వద్ద అంబర్ పేటలో 0.4 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి, ఇల్లందులపాడు సబ్ రిజిస్టర్ ఆఫీస్ వద్ద 0.5 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి నిర్మించడం జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. మధిర పట్టణంలో మేజర్ స్టార్మ్ వాటర్ డ్రైన్, ఆర్.సి.సి రిటైనింగ్ వాల్, ఓ.సి. ఈ.ఎం.ఎస్ పరికరాల అమరిక పూర్తి చేస్తామని, ఈ పనులను రెండు సంవత్సరాల సమయంలో పూర్తి చేయడం జరుగుతుందని, పనులు పూర్తి చేసిన తర్వాత నిర్మాణ సంస్థ 5 సంవత్సరాల పాటు నిర్వహణ చేయాల్సి ఉంటుందని, మధిర పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు నాణ్యతతో చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, నాణ్యత ప్రమాణాలకు ఎక్కడ రాజీ లేకుండా చూడాలని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం వల్ల పట్టణ వాసుల ఆరోగ్యం మెరుగుపడుతుందని, సీజనల్ వ్యాధుల వ్యాప్తి తగ్గిపోతుందని, పట్టణంలో పారిశుధ్యం , గ్రీనరీ పెరిగేందుకు దోహదం అవుతుందని అన్నారు. మధిర పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేలా అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. అదే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో సైతం ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, పట్టణ అధ్యక్షులు వెంకటరమణ గుప్తా, మునిసిపల్ కమీషనర్ సంపత్, మధిర తహసీల్దార్ రాంబాబు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

## డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క

**వైరా, మే 4 (మనం న్యూస్):** ఖమ్మం జిల్లా వైరా మండలంలోని స్నానాల లక్ష్మీపురం గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పరిశీలించారు. అనంతరం కాంట్రాక్టర్లు ,అధికారులతో ఆయన మాట్లాడుతూ త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆయన సూచించారు. ముందుగా స్నానాల లక్ష్మీపురం లోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. వైరా నది వాగు పై నిర్మాణం చేయనున్న రిటైనింగ్ వాల్, చెక్ డ్యాం, ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనులను పరిశీలించి నిర్దేశించుకున్న గడువులోగా అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.ఆయన వెంట ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, పిసిసి జనరల్ సెక్రెటరీ నూతి సత్యనారాయణ గౌడ్, కాంగ్రెస్ నాయకులు కర్నాటి హనుమంతరావు అధికారులు నాయకులు ఉన్నారు.

# అభివృద్ధి ప్రదాత జలగం వక్తలు



- **ఘనంగా సర్దార్ జలగం వెంగళరావు జయంతి వేడుకలు**

**పాల్వంచ, మే 4(మనం న్యూస్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ సర్దార్ జలగం వెంగళరావు 103 వ జయంతి వేడుకలను పాల్వంచ జలగం యువసేన ఆధ్వర్యంలో స్థానిక పూర్ణ టీ స్టాల్ ప్రాంగణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి జలగం వెంగళరావు చేసిన కృషి ఎంతో గొప్పదని చెప్పారు. కేంద్ర మంత్రిగా ఆయన చేసిన సేవలు అనిర్వచనీయమన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాను అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దిన ఘనత ఆయన సొంతం అని అన్నారు. జిల్లాకు సింగరేణి, నవభారత్, స్పాంజ్ ఐరన్, ఐటిసి, హెవీ వాటర్ ప్లాంట్ వంటి ఎన్నో పరిశ్రమలను తీసుకొచ్చి ఉపాధి అవకాశాలుకల్పించారని తెలిపారు. ఎన్నో ప్రాజెక్టుల ద్వారా వ్యవసాయ రంగానికి ఊపిరిపోశారని పేర్కొన్నారు. కిన్నెరసాని వంటి ప్రాజెక్టుల ద్వారా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేశారని అన్నారు. ఆయన సేవలు ఎన్నటికీ మరువలేనివని, ఆ మహానుభావుని చరిత్రను పాఠ్యపుస్తకాలలో ప్రచురించి, భవిష్యత్ తరాలకు అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టఫ్ జిల్లా అధ్యక్షులు మంజూర్, జమ్ముల సీతారాం రెడ్డి, కేశూలాల్ నాయక్, శ్రీపాద సత్యనారాయణ, బొల్లం భాస్కర్, భాస్కర్ రావు, టైగర్ దుర్గాప్రసాద్, సమ్మిరెడ్డి జనార్ధన్ రెడ్డి, కొండపల్లి సీతారామయ్య, అప్పల నాయుడు, కేసరి రవీందర్, మురళీకృష్ణ, బిల్లా సుజిత్, సురేష్ నాయక్, సుధాకర్, పరమేష్, పెద్దిరాజు గణేష్, సమ్మయ్య, చంద్రశేఖర్ రెడ్డి, తాజుద్దీన్, గణేష్, మహేశ్వరం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రసవత్తరంగా సాగిన వర్తక సంఘం ఎన్నికలు

- **అధ్యక్షుడుగా రత్న శేఖర్**
- **ప్రధాన కార్యదర్శిగా భద్రి నాథ్**
- **కోశాధికారిగా మధు రెడ్డి**



**మహబూబాబాద్, మే 04 (మనం ప్రతినిధి):** కిరాణ వర్తక సంఘం అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం రసవత్తరంగా సాగాయి. కమిటీ సభ్యులు అందరూ ఉత్కంఠగా ఎదిరి చూశారు. స్థానిక కిరాణ వర్తక సంఘం భవనంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి ఎన్నికలు నిర్వహించారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎన్నికలు జరిగాయి. 148 మంది సభ్యులు ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో ఐదుగురు తమ ఓటును పోస్టల్ బ్యాలెట్ ద్వారా సద్వినియోగం చేసుకున్నారు. పోలీస్ నిఘాలో, కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి బ్యాలెట్ రూపంలో ఈ ఎన్నికలు నిర్వహించారు. కాగా ఓలం విద్య సాగర్, శ్రీ రంగం నర్సింహా రావు, కొండ్లె సూరయ్య, కర్లపాటి నారాయణమూర్తి, వేముల సురేష్ ఎన్నికల రిటర్నింగ్ అధికారులుగా వ్యవహరించారు.

**అధ్యక్షుడుగా సోమ రత్న శేఖర్**

కిరాణ వర్తక సంఘం నూతన అధ్యక్షుడుగా సోమ రత్న శేఖర్ ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన వర్తక సంఘం ఎన్నికల్లో అధ్యక్షుడి పోటీలో కర్లపాటి హరిప్రసాద్, కేస జనార్ధన్, లంకలపల్లి శ్రీనివాస్, పెనుగొండ సదాశివుడు, సోమ రత్న శేఖర్ పోటీలో నిలవగా 54 ఓట్ల మెజార్టీతో రత్న శేఖర్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా ముగ్గురు పోటీలో ఉండగా కొండ్లె భద్రీనాథ్ 55 ఓట్లతో గెలుపొందారు. కోశాధికారిగా ఇద్దరు పోటీలో నిలువగా గుండ మధు రెడ్డి 77 ఓట్లతో విజయం సాధించారు.

**సంఘం అభివృద్ధికి కృషి చేస్తా...**

నూతన అధ్యక్షుడు సోమ రత్న శేఖర్ ఇచ్చిన హామీలను నెరవేర్చి సంఘ అభివృద్ధి కోసం కృషి చేస్తానని నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన సోమ రత్న శేఖర్ అన్నారు. తన ఎన్నికకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కాగా రత్న శేఖర్ అధ్యక్షుడుగా ఎన్నిక కావడం పట్ల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు వర్షం వ్యక్తం చేశారు. శాలువులతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలు



**ఇనుగుర్తి , మే 4(మనం న్యూస్):** ఇనుగుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో ఆదివారం రోజు సగర కుల మండల అధ్యక్షులు నాగెల్లి మురళి ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ భగీరథ మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు దుంపల రాజేందర్, కార్యదర్శి ఎంజాల కుమారస్వామి,సభ్యులు దుంపల రాజయ్య,దుంపల సాంబయ్య,దుంపల సందీప్, ఉప్పలయ్య,నాగెల్లి మోహన్, దుంపల నాగరాజు,నాగెల్లి సందీప్, పేశెట్టి రాజశేఖర్, దుంపల రోహిత్,ఉపేందర్, బైస మహేష్, సోమ శంకరయ్య,దుంపల యాదగిరి,మరియు వివిధ కుల సంఘ నాయకులు జాటోత్ హరిచంద్, బేతమల్ల చంద్రయ్య, పప్పుల వెంకన్న,వెంకయ్య గారి శ్రీను, వెంకయ్య గారి మధు, ఎండి ఖాన్,లింగాల శ్రీనివాస్,శ్రీరామ్ చందర్,ఎల్ల సురేష్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ఆసుపత్రిలో పెరిగిన కాన్పులు

## ఎంఎల్ఏ జారే, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ , డిసిహెచ్ఎస్ రవి బాబు స్పెషల్ ఫోకస్ • పెరిగిన నార్మల్ డెలివరీలు, తగ్గిన సిజేరియన్ సెక్షన్లు • పేట ఆసుపత్రి సిబ్బంది ని అభినందించిన యం యల్ ఏ



**అశ్వారావుపేట, మే 4(మనం న్యూస్ ):** అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నాయి. గతంలో నెలకి పది ఉన్న ప్రసవాల సంఖ్య నేడు ఇరవై మూడు కి చేరింది. ఇందులో పదహారు నార్మల్ డెలివరీలు కాగా ఏడు సిజేరియన్ సెక్షన్లు అయ్యాయి. గతంలో స్పెషలిస్ట్ వైద్యుల కొరత తీవ్రంగా ఉండే క్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, జిల్లా మంత్రులు మరియు ప్రజాప్రతినిధులు వివిధ సందర్భాలలో వైద్యుల కొరత పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు సూచించగా, జిల్లా కలెక్టర్ అదనపు ప్రోత్సాహకాలు ప్రకటించి నోటిఫికేషన్ ఇవ్వవలసిందిగా డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు ని ఆదేశించారు. ప్రోత్సాహకాలతో కూడిన వేతనాలపై ఆకర్షితులైన వివిధ స్పెషలిస్ట్ డాక్టర్లను మారుమూల ప్రాంతాలైన వివిధ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో నియమించడం జరిగింది. ప్రస్తుతం అశ్వారావుపేట ఆసుపత్రిలో ఇద్దరు ప్రసూతి వైద్యులు, ఇద్దరు మత్తు వైద్యులు, ఒక పిల్లల వైద్యులు, 4 ఎంబిబిఎస్ వైద్యులు ఉన్నారు. స్థానికంగానే ప్రసూతి వైద్యులు, పిల్లల వైద్యులు, మత్తు డాక్టర్లు అందుబాటులో ఉండటం, రోగులకు మంచి చికిత్స అందుతుండటంతో ప్రజలు సర్కారు ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. ఎప్పటికప్పుడు స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ సహకారం, అధికారుల సమన్వయం, జిల్లా కలెక్టర్ సహకారంతో మౌలిక సదుపాయాల ఏర్పాటు మరియు ఇరవై నాలుగు గంటలు అందుబాటులో డాక్టర్లు మరియు వైద్య సిబ్బంది, అందుబాటులో ల్యాబ్ టెస్టులు, అందుబాటులో ప్రసవానికి సంబంధించిన మందులు ప్రసూతి వార్డుల్లో ఏసీలు మరియు కూలర్లు ఏర్పాటు చేయడం అన్నీ కలగలిపి ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగింది.భవిష్యత్తులో కూడా పెరిగే అవకాశం ఉంది. విశేషమేమిటంటే ప్రభుత్వ ఆసుపత్రులలో కోత లేకుండా సుఖప్రసవాల సంఖ్య అధికంగా ఉంది. డెబ్బై శాతం నార్మల్ డెలివరీ అవ్వడం పట్ల రాష్ట్ర టీవీవిపి కమిషనర్ అజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు హర్షం వ్యక్తం చేశారు. ప్రైవేటు ఆసుపత్రులతో పోలిస్తే సిజేరియన్ సెక్షన్ సంఖ్య జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో చాలా తక్కువగా ఉంది. సాధారణంగా ప్రైవేటు ఆసుపత్రులలో ఒక కాన్పుకు సుమారు ముప్పై నుండి నలభై వేలు ఖర్చు అవుతుంది. ప్రభుత్వ ఆసుపత్రులలో అంకితభావంతో పని చేస్తున్న వైద్య సిబ్బంది, వసతులు మరియు సౌకర్యాలు పెరగడంతో ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ఆకర్షితులవుతున్నారు. తద్వారా పేద ప్రజలు తమ కాన్పుకి సంబంధించిన స్కానింగ్, రక్త పరీక్షలు, ఆపరేషన్, తదితర ఖర్చుల భారం తగ్గుతుందని, ప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్న మెరుగైన సేవల పట్ల పేట ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రి సిబ్బంది సైతం తాము పనిచేస్తున్న ఆసుపత్రులలో కాన్పు చేయించుకోవడానికి మొగ్గు చూపుతున్నారు.

### 5 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ముదిగొండ, మే 4(మనం న్యూస్):** పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం అదివారం ముదిగొండ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో జరిగింది. మండల కేంద్రం ముదిగొండలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 35 ఏళ్ల క్రితం 1989-90లో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ముదిగొండలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి దశలో తమ అనుభవాలను గుర్తు చేసుకున్నారు. ఏ యే వృత్తులలో స్థిరపడ్డారు, తమ జీవితాల్లో సాధించిన విజయాలను గురించి వేదికపై ఒకరిని ఒకరు పంచుకున్నారు. సమ్మేళనానికి హాజరైన గురువుల పాదాలకు నమస్కరించి, పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారి జ్ఞాపికాలను అందజేసి, సంపక్తి భోజనాలు చేశారు. అనంతరం పాఠశాలను సందర్శించారు. వారి ఆటపాటలతో అందరిని అలరించారు. పూర్వ విద్యార్థులు కమర్తపు కిరణ్, వెంపటి శ్రీను, యలమద్ది శ్రీను, ఇంద్ర కుమార్, మాచర్ల ఉపేందర్, బంక మల్లయ్య, యస్కె ఖాసిం, లక్ష్మి రాజ్యం, రమాదేవి, భాగ్యయ్య, నక్క నరసింహారావు, పరిపూర్ల చారి, కమర్తపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కర్రెగుట్టలపై శాశ్వతంగా బేస్ క్యాంప్ ఏర్పాటు

- **గుట్టలు అదీనంలోకి వచ్చే వరకు గాలింపు**
- **మావోయిస్టులకు శాశ్వతంగా చెక్ పెట్టే యత్నం**

**చర్ల, మే 4 (మనం న్యూస్):** దండకారణ్యంలో మావోయిస్టులకు శాశ్వతంగా చెక్ పెట్టేయత్నంలో భద్రతా బలగాలు అడుగులు ముందుకు వేస్తున్నాయి. ఇప్పటికే దండకారణ్యం వ్యాపించి ఉన్న ఛత్తీస్‌ఘడ్‌లోని ఏడు జిల్లాలలో వందల సంఖ్యలో సి ఆర్ పి ఎఫ్ భేస్ క్యాంప్ లను ఏర్పాటు చేసి మావోయిస్టుల చర్యలను అరికట్టిన కేంద్ర ప్రభుత్వం ఆదిశగా మరింత ముందుకు సాగుతోంది. తెలంగాణ - ఛత్తీస్ఘడ్ సరిహద్దులలోని కర్రెగుట్టలపై మావోయిస్టు అగ్రనేతలతో పాటు వందల సంఖ్యలో దళ సభ్యులు తలదాచుకున్నారనే నిఘా వర్గాల పక్కా సమాచారంతో వేలాదిమంది భద్రతా బలగాలు కర్రెగుట్టలను చుట్టుముట్టాయి. అతికష్టం మీద కొన్ని బలగాలు గుట్టలపైకి చేరుకొని తాత్కాలిక క్యాంప్ ఏర్పాటు చేసుకొని మావోయిస్టుల కొరకు గాలిస్తున్నాయి. ఆపరేషన్ ప్రారంబించి 13 రోజులయినప్పటికీ నేటి వరకు ముగ్గురు మావోయిస్టులు మాత్రమే కర్రెగుట్టలపై జరిగిన ఎదురుకాల్పులలో మృతిచెందారు. భద్రతా బలగాలు ఊహించిన విదంగా ఇంత వరకు పెద్ద ఎత్తున మావోయిస్టులు తారసపడకపోయినప్పటికీ దండకారణ్యంపై పట్టున్న ఛత్తీస్ఘడ్ కు చెందిన డి ఆర్ జి, ఎస్ టి ఎఫ్ బలగాల గైడెన్స్ తో మావోయిస్టు స్థావరాల కొరకు గాలింపు చేపడూ ముందుకుసాగుతున్నారు. దాదాపు 280 చదరపు కిలోమీటర్ల వైశాల్యంలోని గుట్టలు, లోయలు, దట్టమైన అడవులతో కూడిన కర్రెగుట్టలను అనువనువునా గాలిస్తున్నారు. మావోయిస్టులు ఉన్నా లేకున్నా గుట్టలను క్షున్నంగా తనిఖీ చేసి స్వాదీనం చేసుకునే యత్నంలో భద్రతా బలగాలు ముందుకు సాగుతున్నాయి. ఎన్నాల్లయినా సరే కర్రెగుట్టలను అడుగడుగూ గాలించి మొత్తం తమ అధీనంలోకి తీసుకోవాలని బావిస్తున్నారు. స్వాదీనం లోకి తీసుకున్న తర్వాత కర్రెగుట్టలపై శాశ్వతంగా భేస్ క్యాంప్ లను ఏర్పాటు చేసి మావోయిస్టులకు చెక్ పెట్టాలనే యత్నంలో బలగాలు ఉన్నాయి. తద్వారా ఛత్తీస్ఘడ్ - తెలంగాణ - మహారాష్ట్రలకు మావోయిస్టుల రాకపోకలు నిలువరించవచ్చని బావిస్తున్నారు.



### రంగ రంగ వైభవంగా శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి తిరణాలు ప్రారంభం



**దమ్మపేట, మే 4(మనం న్యూస్):** దమ్మపేటలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి అమ్మవారి 28వ తిరునాళ్ళ మహోత్సవం నేటి నుంచి ప్రారంభం కావడంతో ఆదివారం తిరునాళ్ళ మహోత్సవంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తిరునాళ్ళు ను ప్రారంభించిన ఆలయ కమిటీ సభ్యులు దమ్మపేట గ్రామ ప్రజలు ముత్యాలమ్మ అమ్మవారి ని దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ సభ్యులు కోరారు కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు చిన్నశెట్టి సత్యనారాయణ,చిన్న శెట్టి గోపి, చిన్న శెట్టి రమేష్,పగడాల రాంబాబు, మురహరి నాగరాజు, చిన్న శెట్టి చిట్టిబాబు,చిన్న చిట్టి అప్పారావు, తదితరులు ఉన్నారు.

# తేమ శాతం వచ్చిన వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

- **అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి**
- **స్నానాల లక్ష్మీపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ**

**వైరా, మే 4(మనం న్యూస్):** యాసంగి పంట కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తేమ శాతం రాగానే కొనుగోలు చేసి వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అధికారులకు సూచించారు. ఆదివారం అదనపు కలెక్టర్, వైరా మండలంలోని స్నానాల లక్ష్మీపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, వైరా మార్కెట్ వ్యవసాయ యార్డ్ గోడౌన్ , వైరా ఎం.ఎల్.ఎస్ పాయింట్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం తేమ శాతం వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ రికార్డు చేయాలని, తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలని సెంటర్ నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు చేసిన ధాన్యం సత్వరమే మిల్లులకు తరలించేందుకు అవసరమైన మేర వాహనాల సంఖ్య పెంచాలని అదనపు కలెక్టర్ తెలిపారు. రైస్ మిల్లులు కొనుగోలు కేంద్రాల వద్ద ఎక్కడా హమాలీల కొరత రాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ గోడౌన్ లో అందుబాటులో ఉన్న స్థలాన్ని అదనపు కలెక్టర్ పరిశీలించారు. వైరా ఎం.ఎల్.ఎస్ పాయింట్ వద్ద రికార్డులను పరిశీలిస్తూ రేషన్ షాపు, అంగన్ వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలకు సకాలంలో సన్న రకం రైస్ డెలివరీ చేయాలని సూచించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






# ఒక్క పరుగు తేడాతో కోల్‌కతా విజయం

ఐపీఎల్ 18 సీజన్ లో కోల్ కతా ఐదో విజయం సాధించింది. సొంతగడ్డపై రాజస్థాన్ రాయల్స్ తో జరిగిన ఉత్కంఠ పోరులో ఒక్క పరుగు తేడాతో గెలిచింది. తొలుత కోల్కతా నిర్ణీత 4 వికెట్ల నష్టానికి 206 పరుగులు చేసింది. ఆండ్రీ రస్సెల్ (57*; 25 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్స్ లు) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. లక్ష్యఛేదనలో రాజస్థాన్ 8 వికెట్లు కోల్పోయి 205 పరుగులు చేసింది. కెప్టెన్ రియాన్ పరాగ్ (95; 45 బంతుల్లో 6 ఫోర్లు, 8 సిక్సు) పోరాటం వృథా అయింది. యశస్వి జైస్వాల్ (34; 21 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్), హెట్మయర్ (29; 23 బంతుల్లో) రాణించారు. వైభవ్ సూర్యవంశీ (4), కునాల్ సింగ్ రాథోడ్ (0), ధ్రువ్ జురెల్ (0), వానిందు హసరంగ (0) ఇలా వచ్చి అలా వెళ్లిపోయారు. చివర్లో శుభమ్ దూబె (25*; 14 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్సు), జోఫ్రా ఆర్చర్ (12; 8 బంతుల్లో) పోరాడినా రాజస్థాన్కు ఓటమి తప్పలేదు.



లక్ష్యఛేదనలో రాజస్థాన్ ఎనిమిది పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. తొలి రెండు ఓవర్లలోనే వైభవ్ సూర్యవంశీ, కునాల్ సింగ్ వెనుదిరిగారు. ఈ క్రమంలో యశస్వి, పరాగ్ ఇన్నింగ్స్ను ముందుకు నడిపించారు. అరోరా వేసిన మూడో ఓవర్లో చెరో సిక్స్ బాదారు. హర్షిత్ వేసిన తర్వాతి ఓవర్లో పరాగ్ రెండు ఫోర్లు, ఓ సిక్స్ రాబట్టాడు. జైస్వాల్కు చకచకా బౌండరీలు బాదడంతో పవర్ ప్లే ముగిసేసరికి రాజస్థాన్ 59/2తో మెరుగైన స్థితిలో నిలిచింది. అయితే, మొయిన్ అలీ వేసిన తర్వాత ఓవర్లో జైస్వాల్.. రింకు సింగ్కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. అనంతరం వరుణ్ ఒకే ఓవర్లో జురెల్, హసరంగను ఔట్ చేశాడు. దీంతో కొన్ని ఓవర్లపాటు స్కోరు వేగం నెమ్మదించింది. ఈ క్రమంలో పరాగ్ ఒక్కసారిగా గేర్ మార్చాడు. మొయిన్ అలీ వేసిన 13 ఓవర్లో పరాగ్ ఏకంగా ఐదు సిక్సు బాదేసి రాజస్థాన్ను పోటీలోకి తెచ్చాడు. అయితే, హర్షిత్ తన వరుస ఓవర్లలో హెట్మయర్, పరాగ్ను ఔట్ చేయడంతో కోల్కతా రేసులోకి వచ్చింది. అప్పటికి రాజస్థాన్ స్కోరు 18 ఓవర్లకు 174/7.

రస్సెల్ 19 ఓవర్ వేసి 11 పరుగులు ఇచ్చాడు. ఆఖరి ఓవర్ (వైభవ్ అరోరా బౌలర్)లో రాజస్థాన్ గెలవాలంటే 22 పరుగులు అవసరం కాగా.. తొలి రెండు బంతుల్లో మూడు పరుగులు వచ్చాయి. తర్వాత శుభమ్ దూబె వరుసగా 6, 4, 6 బాదేశాడు. చివరి బంతికి విజయ సమీకరణం మూడు పరుగులు కాగా.. ఒకే రన్ వచ్చింది. రెండో పరుగు పూర్తిచేసే క్రమంలో ఆర్చర్ రనౌటయ్యాడు. దీంతో కోల్కతా ఒక్క పరుగు తేడాతో గట్టెక్కింది.

తొలుత కోల్కతా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకోగా.. ఆండ్రీ రస్సెల్ మెరుపు అర్ధ శతకం బాదాడు. అంగ్రిష్ రఘువంశీ (44; 31 5 ఫోర్లు), రెహ్మానుల్లా గుర్బాజ్ (35; 25 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్సు), అజింక్య రహానె (30; 24 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్సు) రాణించారు. చివర్లో రింకు సింగ్ (19*; 6 బంతుల్లో) దూకుడుగా ఆడాడు. 14 ఓవర్లకు కోల్కతా 111/3తో నిలిచిన కోల్కతా రస్సెల్ మెరుపులతో 200కుపైగా స్కోరు చేసింది. ఆరంభంలో నెమ్మదిగా ఆడిన రస్సెల్.. క్రమంగా దూకుడు పెంచాడు. ఆకాశ్ మధ్వాల్ బౌలింగ్లో వరుసగా 4, 6, 4 బాదేశాడు. ఆర్చర్ వేసిన తర్వాతి ఓవర్లో సిక్స్, ఫోర్ రాబట్టాడు. తీక్షణ వేసిన 18 ఓవర్లో రస్సెల్ హ్యాట్రిక్ సిక్సు కొట్టి అర్ధ శతకానికి చేరువయ్యాడు. 18.1 ఓవర్కు రఘువంశీని ఆర్చర్ వెనక్కి పంపగా.. అదే ఓవర్లో రస్సెల్ సిక్స్ బాది ఈ సీజన్లో తొలి హాఫ్ సెంచరీ అందుకున్నాడు. ఆకాశ్ వేసిన చివరి ఓవర్లో రింకు వరుసగా 4, 6, 6 బాదేశాడు. రాజస్థాన్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్, యుధ్వీర్ సింగ్, మహీశ్ తీక్షణ, రియాన్ పరాగ్ ఒక్కో వికెట్ పడగొట్టారు.

## ముక్కోణపు సిరీస్‌లో భారత్‌కు తొలి ఓటమి

శ్రీలంక వేదికగా జరుగుతున్న ముక్కోణపు సిరీస్లో భారత మహిళల క్రికెట్ జట్టు తొలి ఓటమి చవిచూసింది. టీమ్ఇండియాపై శ్రీలంక 3 వికెట్ల తేడాతో గెలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్.. నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 275 పరుగులు చేసింది. ఈ టార్గెట్ని శ్రీలంక.. ఐదు బంతులు మిగిలుండగానే 7 వికెట్లు కోల్పోయి ఛేదించింది. లంక బ్యాటర్లలో నీలాక్షి డి సిల్వా (56), హర్షిత సమరవిక్రమ (53) అర్ధ శతకాలు బాదారు. టీమ్ఇండియా బ్యాటర్లలో రిచా ఘోష్ (58; 48 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సు) మెరిసింది. ప్రతీకా రావల్ (35), జెమీమా రోడ్రిగ్స్ (37), హర్మన్ప్రీత్ కౌర్ (30), హర్లీన్ డియోల్ (29), దీప్తి శర్మ (24) పరుగులు చేశారు.



IPL-2025




## చరిత్ర సృష్టించిన రియాన్ పరాగ్..

ఐపీఎల్-2025లో ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్కతా నైట్ రైడర్స్తో జరిగిన ఉత్కంఠపోరులో ఒక్క పరుగు తేడాతో రాజస్తాన్ రాయల్స్ ఓటమి పాలైంది. 207 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన రాజస్తాన్.. ఆఖరి బంతి వరకు పోరాడింది. చివరి ఓవర్లో రాజస్తాన్ రాయల్స్ విజయానికి 22 పరుగులు అవసరమవ్వగా.. శుభమ్ దూబే వరుసగా బౌండరీలు బాది గెలుపునకు చేరువ చేశాడు. కానీ ఆఖరి బంతికి నాన్స్ట్రైక్లో జోఫ్రా అర రనౌట్ కావడంతో రాజస్తాన్ ఓటమి చవిచూడాల్సి వచ్చింది. అయితే ఈ మ్యాచ్లో రాయల్స్ ఓటమి పాలైనప్పటికీ.. ఆ జట్టు కెప్టెన్ రియాన్ పరాగ్ తన అద్భుత ఇన్నింగ్స్తో అందరిని ఆకట్టుకున్నాడు. ఓ దశలో రాజస్తాన్ను ఈజీగా గెలిపించేలా కన్పించిన పరాగ్.. కీలక సమయంలో ఔట్ కావడంతో మ్యాచ్ ఫలితం తారుమారైంది. పరాగ్ తృటిలో తొలి ఐపీఎల్ సెంచరీ చేసే అవకాశాన్ని కోల్పోయాడు. 45 బంతులు ఎదుర్కొన్న పరాగ్.. 6 ఫోర్లు, 8 సిక్సులతో 95 పరుగులు చేసి ఔటయ్యాడు. అయితే ఈ మ్యాచ్లో పరాగ్ వరుస ఆరు సిక్సర్లు బాది సంచలనం సృష్టించాడు. రాజస్తాన్ ఇన్నింగ్స్ 13వ ఓవర్ వేసిన స్పిన్నర్ మోయిన్ అలీ బౌలింగ్లో తొలి బంతికి షిమ్రన్ హెట్మెయిర్ సింగిల్ తీసి పరాగ్కు స్ట్రైక్ ఇచ్చాడు. ఆ తర్వాతి ఐదు బంతులను రియాన్ సిక్సర్లుగా మలిచాడు. ఆ తర్వాత 14 ఓవర్ తొలి బంతికి ఓ పరుగు తీసి మళ్లీ పరాగ్కు స్ట్రైక్ ఇచ్చాడు. పరాగ్ ఆ బంతిని కూడా స్టాండ్స్లోకి పంపించాడు. దీంతో వరుసగా తను ఎదర్కొన్న ఆరు బంతులను సిక్సర్లుగా మలిచాడు. ఈ క్రమంలో ఐపీఎల్లో వరుసగా ఆరు సిక్సు బాదిన తొలి ప్లేయర్గా పరాగ్ రికార్డులకెక్కాడు.



# అవనిగా త్రిష..

## పోస్టర్ పంచుకున్న 'విశ్వంభర' టీమ్

చిరంజీవి హీరోగా వశిష్ఠ దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'విశ్వంభర'. త్రిష కథానాయికగా కనిపించనున్నారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ చిత్రీకరణ దశలో ఉంది. ఆదివారం త్రిష పుట్టినరోజు పురస్కరించుకొని చిత్రబృందం సర్ ప్రైజ్ ఇచ్చింది. సినిమాలో ఆమె పాత్రను పరిచయం చేసింది. ఇందులో ఆమె అవని పాత్రలో కనిపించనున్నారని చెప్పి.. లుక్ ను రివీల్ చేసింది. చీరకట్టులో ఆమె మెరిసిపోతూ కనిపించారు.

2006లో విడుదలైన 'స్టాలిన్' తర్వాత చిరంజీవి - త్రిష కలిసి వర్క్ చేస్తోన్న చిత్రమిది. సోషియో ఫాంటసీ కథాంశంతో రూపొందుతోంది. సినిమాలో భారీ విజువల్ ఎఫెక్ట్స్ ఉంటాయని ఇప్పటికే టీమ్ వెల్లడించింది. ఓ వైపు చిత్రీకరణ చేస్తూనే మరోవైపు, డబ్బింగ్




పనులను ఆరంభించేసింది. ఈ సినిమాలో చిరంజీవి హనుమాన్ భక్తుడిగా కనిపించనున్నారు. చిరంజీవి కెరీర్ లోనే అత్యంత భారీ బడ్జెట్ చిత్రంగా ఇది నిలవనుంది. ఆషికా రంగనాథ్, కునాల్ కపూర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఎం.ఎం.కీరవాణి సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల తొలిపాట విడుదలైంది. నాలుగు పదుల వయసులోనూ కెరీర్ పరంగా రాణిస్తున్నారు త్రిష. కోలీవుడ్ లో ఇటీవల వరుస సినిమాల్లో ఆమె నటించారు. ఈ ఏడాదిలోనే ఆమె నటించిన మూడు చిత్రాలు విడుదలయ్యాయి. ప్రస్తుతం ఆమె 'థగ్ లైఫ్', 'సూర్య 45', 'రామ్' ప్రాజెక్టో నటిస్తున్నారు.

# ఆ ఒక్క రాత్రి నన్నెంతో మార్చేసింది - నాని

నాని యాక్షన్ ఎంటర్టైనర్ 'హిట్ 32 బాక్సాఫీస్ దగ్గర సెన్సేషనల్ రన్ కొనసాగిస్తుంది. కాగా తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో నాని తనకు గతంలో జరిగిన ఓ కారు ప్రమాదం గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేస్తూ.. ఆ ప్రమాదం తర్వాత తాను జీవితాన్ని చూసే కోణంలో ఎంతో మార్పు వచ్చింది అంటూ తెలిపారు. ఇంతకీ, నాని ఇంకా ఏం మాట్లాడారు అంటే.. 'నేను కారు కొనుగోలు చేయడానికి కంటే ముందే నాకొక రోడ్డు ప్రమాదం జరిగింది. నా ఫ్రెండ్ కారు



తీసుకుని స్నేహితులతో కలిసి హైవేపై డ్రైవ్కు వెళ్లా. రోడ్డుపై నిలిపి ఉంచిన లారీని మా కారు ఢీకొట్టింది' అంటూ నాని చెప్పుకొచ్చారు.

# స్టైల్ స్టైల్గా...



అల్లు అర్జున్ని 'పుష్ప' సినిమాలు ఐకాన్ స్టార్ని చేసేశాయి. అంతకుముందు ఆయన్ని స్టైలిష్ స్టార్ అని పిలిచేవారు. అందుకు తగ్గట్టే ప్రతి సినిమాకీ ఓ కొత్త రకమైన స్టైల్ తో దర్శనమిచ్చేవారు. 'పుష్ప' పాత్ర కారణంగా దాదాపు ఐదేళ్లపాటు గుబురు గడ్డం, జుట్టుతోనే కనిపించాల్సి వచ్చింది. ఆ పాత్ర నుంచి బయటికి వచ్చాక మళ్లీ అల్లు అర్జున్ మునుపటిలా స్టైల్ గా మారిపోయారు. కొత్త సినిమాలో ఎలాంటి లుక్ లో కనిపిస్తారో ఇంకా స్పష్టత లేదు. చిత్రీకరణ ప్రారంభానికి ఇంకా చాలా సమయం ఉంది. ఒక దఫా లుక్ టెస్ట్ అయితే జరిగింది. ఇంకా తుది నిర్ణయానికైతే రాలేదని సమాచారం. అయితే అల్లు అర్జున్ మాత్రం బయట కొత్త రకమైన స్టైల్ తో కనిపిస్తూ ఊరిస్తున్నారు. వేవ్స్ సమ్మిట్ లో ఆయన లుక్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆయన తదుపరి చిత్రం అట్లీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. అందులో భిన్నరకాల లుక్స్ లో ఆయన సందడి చేస్తారని తెలుస్తోంది.



# ఎక్కువ ప్రేమించేది వాళ్లే!

మీరు ఎవరితో స్నేహం చేస్తారో వారితో జాగ్రత్తగా ఉండండని అంటోంది కథానాయిక రష్మిక. తెరపై తన నటనతో సినీప్రియుల్ని మెప్పించే ఈ భామ.. సామాజిక మాధ్యమాల్లోనూ ఫొటోలు పంచుకుంటూ, సలహాలిస్తూ చురుకుగానే ఉంటుంది. తాజాగా ఈమె ఇన్ స్టా వేదికగా తల్లిదండ్రులను గౌరవించండి అంటూ ఓ పోస్ట్ పెట్టింది. ''ఇది మీ కోసమే. ఈ ప్రపంచంలో ఎవరూ చెడ్డవారు కాదు కానీ.. వారు మీకు మంచి వ్యక్తి కాకపోవచ్చు. ఈ రోజు స్నేహితులుగా ఉన్న వ్యక్తులు రేపు మీ మిత్రులు కాకపోవచ్చు. లేకపోతే వారే జీవితాంతం మీకు తోడుగా ఉండవచ్చు. అది మీరు ఎంపిక చేసుకునే విధానంపై ఆధారపడి ఉంటుంది. మీ తల్లిదండ్రులను గౌరవించండి. వారు ఈ ప్రపంచంలోనే మిమ్మల్ని ఎక్కువగా ప్రేమిస్తారు. వారి మాటలను వినండి. మంచి ఎంపిక చేసుకోవడానికి వారి సహాయం తీసుకోండి. ఎప్పుడూ తల్లిదండ్రులను తేలికగా తీసుకోవద్దు'' అని ఆ పోస్టో రాసుకొచ్చింది. సినిమాల విషయానికొస్తే... ప్రస్తుతం రష్మిక జాబితాలో 'కుబేర', 'ది గర్ల్ఫ్రెండ్', 'థామా' తదితర చిత్రాలున్నాయి.

# ఏఐతో వినోద రంగం మరో స్థాయికి!

భవిష్యత్తు సాంకేతికత అయిన కృత్రిమ మేధ (ఏఐ)ని సినీ రంగంలోకి తీసుకు రావడం మంచి పరిణామం అన్నారు తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి డి.శ్రీధర్బాబు. సృజనాత్మకతని మెరుగుపరిచే ఈ సాంకేతిక ఎన్నో అద్భుతాల్ని సృష్టిస్తుందన్నారు. శనివారం రాత్రి హైదరాబాద్లో జరిగిన లార్వెన్ ఏఐ స్టూడియో ప్రారంభోత్సవానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రముఖ నిర్మాత దిల్రాజు క్వాంటమ్ ఏఐ గ్లోబల్ సంస్థతో కలిసి ప్రారంభించిన స్టూడియో ఇది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్బాబు మాట్లాడుతూ ''మారుతున్న ప్రపంచానికి తగ్గట్టుగా ఆధునిక సాంకేతికతని సినీ రంగానికి పరిచయం చేయాలన్న నిర్మాత దిల్రాజు, ఆయన కుటుంబ సంకల్పం అభినందనీయం. మూడు దశాబ్దాలుగా ఎంతోమంది సాంకేతిక నిపుణులు, ఇంజినీర్ల మేధస్సు కారణంగా తెలంగాణ రాష్ట్రం సాంకేతిక ప్రపంచంలో అగ్రగామిగా కొనసాగుతోంది. లార్వెన్ ఏఐ సేవలు ఇతర చిత్ర పరిశ్రమలకూ విస్తరించాలి. డిజిటల్ రంగం వేగంగా మారుతోంది. ప్రపంచస్థాయి సామర్థ్యం కలిగిన సంస్థల్ని హైదరాబాద్లో ఏర్పాటు చేయడమే ఇప్పుడు ప్రభుత్వ లక్ష్యం. రాజకీయ రంగంలోనూ, సాంకేతిక రంగంలోనూ ఒక కొత్త దశలో ఉన్నాం.



ఏఐతో వినోదరంగం మరో స్థాయికి చేరనుంది. కొత్తరకం ఉద్యోగాలు వస్తాయి. ఇప్పుడు సాంకేతికతని అందిపుచ్చుకున్నవాళ్లే ముందుంటున్నారు. మన సినిమా ప్రపంచం కూడా ఆ విషయంలో ముందడుగు వేయాలని కోరుకుంటున్నా'' అన్నారు. నిర్మాత దిల్రాజు మాట్లాడుతూ ''సినీ రంగంలో భవిష్యత్తులో ఎలాంటి మార్పులు రావొచ్చనే ఆలోచన నుంచి పుట్టిన సంస్థే లార్వెన్ ఏఐ. ఒక స్క్రిప్ట్ ఐడియా మొదలుకొని, సినిమా పూర్తయ్యేవరకూ 360 డిగ్రీల్లో ఏఐ సాంకేతికత సినిమా రూపకల్పనకి దోహదం చేస్తుంది'' అన్నారు. ఈ కార్యక్రమంలో సినీ ప్రముఖులు కె.రాఘవేంద్రరావు, అల్లు అరవింద్, వి.వి.వినాయక్, సుకుమార్, నాగ్ అశ్విన్, అనిల్ రావిపూడి, బాబీ, వేణుశ్రీరామ్, వంశీ పైడిపల్లి, టి.జి.విశ్వప్రసాద్, శిరీష్, ఇంద్రగంటి మోహనకృష్ణ, నంద కిశోర్, కోన వెంకట్, దామోదర్రప్రసాద్, జాహ్నవి, వైఘా రెడ్డి, బి.వి.ఎస్.రవి, డాలీ, బలగం వేణు, అరుణ్, సాహు గారపాటితోపాటు, క్వాంటమ్ ఏఐ రీసెర్చ్ హెడ్ గోపిక చాగంటి తదితరులు పాల్గొన్నారు.

# ఇంతకీ సినిమాలో ఉన్నానా?: లయ

రాబిన్ హుడ్ తర్వాత నితిన్ హీరోగా నటిస్తోన్న తాజా చిత్రం తమ్ముడు. ఈ సినిమాకు వేణు శ్రీరామ్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ చివరిదశకు చేరుకున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో అభిమానులకు అదిరిపోయే అప్డేట్ ఇచ్చారు మేకర్స్. డైరెక్టర్ వేణు శ్రీరామ్ బర్త్ డే సందర్భంగా షేర్ చేసిన వీడియో నెట్టింట నవ్వులు పూయిస్తోంది. ఇంతకీ అదేంటో మీరు కూడా చూసేయండి. డైరెక్టర్ వేణు శ్రీరామ్ పుట్టినరోజు కానుకగా తమ్ముడు మూవీ రిలీజ్ డేట్ను మేకర్స్ రివీల్ చేశారు. అయితే ఈ విషయాన్ని ఓ వీడియో రూపంలో వెల్లడించారు. దర్శకుడు వేణు శ్రీరామ్ దగ్గరికి వచ్చిన హీరోయిన్లు బర్త్ డే విషెస్కు బదులుగా మూవీ రిలీజ్ డేట్ ఎప్పుడు సార్?అని అడుగుతారు. దీంతో ఆయన కాస్తా షాకింగ్ కు గురవుతారు. హీరోయిన్లు సప్తమీ గౌడ, వర్ష బొల్లమ్మతో పాటు మరో సీనియర్ టాలీవుడ్ హీరోయిన్ లయ కూడా దర్శకుడితో మూవీ విడుదల తేదీ గురించే ఆరా తీస్తుంది.



అసలే నేను తెలుగమ్మాయిని.. 20 ఏళ్ల తర్వాత రీ ఎంట్రీ ఇస్తున్నా.. నేను ఈ సినిమాలో ఉన్నానా సార్? అంటూ డైరెక్టర్ వేణు శ్రీరామ్ను ప్రశ్నిస్తుంది. 'ఒక్క పోస్టర్ లేదు.. అప్డేట్ లేదు.. కనీసం సినిమా రిలీజ్ డేట్ అయినా చెప్పండి.. వెళ్లి థియేటర్లోనే చూసుకుంటా' అని లయ మాట్లాడింది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్గా మారింది. ఇది చూసిన టాలీవుడ్ ఫ్యాన్స్ మూవీ ప్రమోషన్లలో ఇదొక డిఫరెంట్ వే అంటూ కామెంట్స్ పెడుతున్నారు. కాగా.. వేణు శ్రీరామ్- నితిన్ కాంబోలో వస్తోన్న తమ్ముడు మూవీ జూలై 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేయనుంది. ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వర బ్యానర్లో దిల్రాజు, అల్లు శిరీష్ నిర్మిస్తున్నారు. ఇటీవల విడుదలైన రాబిన్ హుడ్ మూవీ హిట్ కాకపోవడంతో నితిన్ ఫ్యాన్స్ తమ్ముడిపై ఆశలు భారీగానే పెట్టుకున్నారు. మరీ వారి అంచనాలకు తగినట్లుగా రాణిస్తుందో లేదో తెలియాలంటే జూలై 4వరకు వేచి చూడాల్సిందే.

# ఘనంగా భగీరథ మహర్షి జయంతి

- భగీరథ మహర్షి పట్టుదల స్ఫూర్తిదాయకం
- జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా



కర్నూలు మే 04 మనం న్యూస్: భగీరథ మహర్షి పట్టుదల స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా పేర్కొన్నారు. ఆదివారం శ్రీ శ భగీరథ మహర్షి జయంతిని పురస్కరించుకుని కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో భగీరథ మహర్షి చిత్రపటానికి జిల్లా కలెక్టర్, సగర, ఉప్పర సంఘ నాయకులు పూలమాలవేసి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు భగీరథ మహర్షి జయంతి వేడుకలు జరుపుకుంటున్నామన్నారు.. కఠోర శ్రమ చేసి దేనినైనా సాధించగలమని భగీరథ మహర్షి నిరూపించారని వారిని స్ఫూర్తిగా తీసుకొని యువత లక్ష్యాలను సాధించి విజయాలు అందుకోవాలని తెలిపారు. అదే విధంగా వెనుకబడిన తరగతుల వారి జీవన ప్రమాణాలను మెరుగు పరచేందుకు చేపడుతున్న కార్యాచరణను పూర్తి స్థాయి ఫలాలు వారికి అందేలా నిరంతరం కృషి చేస్తామన్నారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, వాటిని బీసీలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. గతంలో తాత్కాలికంగా మూతపడిన హాస్టల్స్ ను కూడా తిరిగి ప్రారంభించబోతున్నామన్నారు. బీసీ విద్యార్థుల కొరకు డీఎస్సీ స్టడీ సెంటర్ల ద్వారా విద్యార్థులకు శిక్షణ కూడా ఇవ్వడం జరుగుతోందన్నారు. విద్యార్థులు భగీరథ మహర్షిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.. సమావేశంలో బీసీ వెల్ఫేర్ అధికారి కె ప్రసూన,యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, నాయన బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివ,నాయన బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ విజయకుమార్,సగర సంఘం అధ్యక్షులు సత్యన్నా,సగర సంఘం సొసైటీ కన్వీనర్ దూదే కొండ కుమార్,కర్నూలు జిల్లా సగర సంఘం గౌరవ ప్రెసిడెంట్ డా.గిడ్డయ్య, సగర, ఉప్పర, సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



తుగ్గలి, మే 4( మనం న్యూస్ ): తుగ్గలి మండల పరిధిలోని రామలింగయ్య పల్లె గ్రామం ఉన్నటువంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-2006 పదోతరగతి చదివిన పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులైన డేవిడ్, బాబురావు, సుధాకర్ గౌడ్,శ్రీనివాసులు,నీలకంఠ, రాజరత్న లకు శాలువా పూలమాలలతో పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు.అనంతరం గురువులతోపాటు విద్యార్థులు అప్పటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుని ఆత్మీయంగా ఒకరినొకరు పలకరించుకున్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు,బాబా,ఏఈ ఆలీ భాషా,ఎస్త్రై కోటి, చంద్రమోహన్, పాండు, మస్తాన్, హరికృష్ణ, శాంతి రెడ్డి, రవీంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్



- సిఐ వెంకటేశ్వరరావు

బేతంచేర్ల, మే 4(మనంన్యూస్): పట్టణంలో పోలీస్ స్టేషన్ లో మండల పట్టణంలో ఉన్న రౌడీ షీటర్లుగా నమోదు ఉన్నవారికి సీఐ వెంకటేశ్వరరావు ఎస్త్రై రమేష్ బాబు కౌన్సిలింగ్ నిర్వహించారు సీఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన ప్రజలను ఇబ్బందికి గురిచేసిన దౌర్జన్యాలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని ప్రతి ఒక్కరి పైన నిఘుంటుందని హెచ్చరించారు.

# యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో పాలక ప్రభుత్వాలు విఫలం..

- తిరుపతి లో జరిగే ఏఐవైఎఫ్ 17 వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి.
- దేవనకొండ లో ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభల వాల్ పోస్టర్లు ఆవిష్కరణ.



దేవనకొండ, మే 04మనం న్యూస్: తిరుపతిలో ఈనెల 15 నుండి 18 వరకు జరిగే ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలలో యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బి.గిడ్డయ్య, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం మండల కేంద్రమైన దేవనకొండ నందు గల సిపిఐ కార్యాలయంలో అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు బి.రవికుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా మే 15 నుండి 18 తిరుపతిలో జరిగే ఏఐవైఎఫ్ 17 వ జాతీయ మహాసభల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా యువత ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం తిరుపతి నగరంలో నిర్వహించబోయే జాతీయ మహాసభల వేదికగా భవిష్యత్తు కార్యాచరణ తీసుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యార్థి, యువజన రంగ వ్యతిరేక విధానాలపై ఉద్యమాలు నిర్వహించాల్సిన తరుణం ఆసన్నమైందని వారు తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఈ దేశంలోని యువతకు ఉద్యోగం ఉపాధి అవకాశాలు కల్పించాల్సింది పోయి మతాల పేరుతో, ప్రాంతాల పేరుతో విభజన చిచ్చు పెట్టాలని చూస్తుందని ఆరోపించారు. నిరుద్యోగ వ్యవస్థ రూపుమాపడానికే పటిష్టమైన చర్యలు చేపట్టడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సమగ్ర యువజన విధాన చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు యువతకు అనేక వాగ్దానాలు ప్రకటించిందన్నారు.అందులో ఏ ఒక్క హామీ అమలు కాలేదన్నారు. కావున యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అఖిల భారత యువజన సమాఖ్య 17 వ జాతీయ మహాసభలలో పలు తీర్మానాలు రూపొందించి యువతరం భవిష్యత్తు కోసం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిరంతర పోరాటాలు కొనసాగించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నరసరావు, రైతు సంఘం మండల కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సి.రమేష్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రామాంజనేయులు, ఏఐవైఎఫ్ మండల నాయకులు అబ్బాస్, పరమేష్, రాహుల్,నరేష్, అశోక్, నబి రసూల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకుల పంపిణీ



కర్నూలు మే 4(మనం న్యూస్): నిరాశ్రయులకు చేయూతను అందించడంలో అందరూ సహకారాన్ని అందించాలని లయన్స్ జిల్లా మాజీ అడిషనల్ క్యాబినెట్ సెక్రటరీ లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ అన్నారు. ప్రపంచ దాన దినోత్సవాన్ని పురస్కరించుకొని రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ,లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్ 2025- 26 సంవత్సరానికి గాను లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన లయన్ మురారి శంకరప్ప దాతృత్వంతో అశోక్ నగర్ లోని నిరాశ్రయుల వసతి గృహంలో ఒక నెలకు సరిపడా నిత్యావసర సరుకులను అందజేశారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డి.ఎస్.పి పాపారావు, నిరాశ్రయ వసతి గృహ నిర్వాహకురాలు శకుంతల పాల్గొన్నారు.

# 20 ఏళ్ల తర్వాత అపూర్వ కలయిక



మంత్రాలయం, మే 4, మనం న్యూస్: మంత్రాలయం మండలం లోని మాధవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 తరగతి (2004-2005) చదివిన విద్యార్థులు 20 ఏళ్ల తరువాత అపూర్వ కలిశారు. ఆదివారం మాధవరం ప్రాథమిక పాఠశాల ఆవరణంలో అప్పటి చదువులు చెప్పిన గురువులు రిటైర్డ్ హెయం ముక్కరన్న, సి. బెలగల్ ఎంఈవో ఆదాంబాష, ఎమ్మిగనూరు బాలికల పాఠశాల హెచ్ఎం కృష్ణ మూర్తి, బనగానపల్లె టంగుటూరి హెచ్ ఎం పర్వీన్ బాను, ఉపాధ్యాయులు శ్రీదేవి, గోపాల్, అనురాధ, జయరాజు, భీమన్న,ప్రేమమ్మ, అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రమోద్ కుమార్, హెబ్సిభా, ఆర్ఎంపీ డాక్టర్ నర్సింహులు లకు ఘనంగా సన్మానించారు. అప్పటి గురువులు, విద్యార్థులు అలనాటి జ్ఞాపకాలను పంచుకున్నారు. తరగతి గదులను తమ స్థలాలను చూసి ఉపాధ్యాయులు, విద్యార్థులు కన్నీరు పెట్టుకున్నారు. గురువులకు మెమొంటో, శాలువ, పూలమాల, బహుమతులతో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులపై పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 2004-2005 పదవతరగతి బ్యాచ్ విద్యార్థులు భీమిరెడ్డి, ప్రవీణ్ కుమార్, బసవరాజు, తిరుమల నాయుడు, మధుకుమార్, మౌనయ్య ఆచార్, ఎండి నర్సింహులు,అల్లే సురేష్, కృష్ణ, నరసప్ప, గుంటెప్ప, మంజునాథ్ ఆచార్, బిజె రాజు, రమ్యశ్రీ, వనిత, సంధ్యరాణి, విజయలక్ష్మి, నరసమ్మ, భారతి, భీమేష్, రవి కుమార్, రమేష్, నరసన్న, నరసప్ప, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## పెద్దయ్య తాత నిర్మాణానికి రూ.4 లక్షల విరాళం



- జనసేన ఇంచార్జ్ తెర్నేకల్ వెంకప్ప అందజేత

దేవనకొండ, మే 4, మనం న్యూస్ : కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం, దేవనకొండ మండలం తెర్నేకల్ గ్రామంలో పెద్దయ్య తాత పీర్ల మసీదు నిర్మాణానికి తనవంతుగా రూ,4 లక్షలు విరాళం జనసేన పార్టీ ఆలూరు నియోజకవర్గం ఇంచార్జి తెర్నేకల్ వెంకప్ప అందజేశారు. ఆదివారం వెంకటప్ప మాట్లాడుతూ... పుట్టిన సొంత ఊర్లో ప్రతి ఏటా కులమతాలకు అతీతంగా జరుపుకునే పీర్ల పండుగ. అటువంటి మసీదు నిర్మాణానికి నా బాధ్యతగా భావించి, నా వంతుగా సాయం చేయడం జరిగింది. అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, బడే సాహెబ్, మాజీ సర్పంచ్ రాజన్న, చిన్నదర్గయ్య, బజారి, మరియు టిడిపి నాయకులు చిన్న రాముడు, మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. సామాజిక ఐక్యతకు ప్రత్యేకంగా నిలిచే ఈ కార్యక్రమానికి వెంకప్ప మద్దతు, గ్రామ ప్రజల హృదయాలను గెలుచుకున్నారు.

## ఏపీలో వైద్యవిద్య అభివృద్ధికి డా. చంద్రశేఖర్ కృషి చేయాలి

- మాజీ ఎంపీ టీజీ వెంకటేష్



కర్నూలు, మే 4(మనం న్యూస్): రాష్ట్రంలో వైద్యవిద్య అభివృద్ధికి హెల్త్ యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ డా. చంద్రశేఖర్ కృషి చేయాలని మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ కోరారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ గా ఇటీవలే నియమితులైన సీనియర్ కార్డియాలజిస్ట్ డా. చంద్రశేఖర్ మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన హెల్త్ యూనివర్సిటీ వైస్ - ఛాన్సలర్ పదవి కర్నూలుకు చెందిన వైద్యునికి దక్కడం రాయలసీమ వాసులకు గర్వకారణమని అన్నారు. డా. చంద్రశేఖర్ మాట్లాడుతూ తన వృత్తిగత జీవితంలో ప్రతి సందర్భంలోనూ టీజీ వెంకటేష్ ఆశీస్సులు తనకు లభించడం తన అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు హార్ట్ ఫౌండేషన్ సభ్యులు నాగేశ్వరబాబు, వాసుదేవమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కళాకారులకు తప్పెట్ల ఉచితంగా పంపిణీ



- కళాకారులకు తప్పెట్లు పంపిణీ చేస్తున్నఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెక్కా పకీరప్ప

తుగ్గలి, మే 4 (మనం న్యూస్ ): మండల పరిధిలోని చిన్న జొన్నగిరి గ్రామంలో ఆదివారం కళాకారులకు తప్పెట్లను ఏపీ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెక్కా పకీరప్ప ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పక్కిరప్ప మాట్లాడుతూ గుత్తి మండలం, లచ్చానపల్లె గ్రామానికి చెందిన కళాకారులకు తాను ఉచితంగా తప్పెట్లను పంపిణీ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.త్వరలో మండలంలో మరికొన్ని గ్రామాలలోనే ఉన్న కళాకారులకు తప్పెట్లను ఉచితంగా పంపిణీ చేస్తానని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి బోయ రామాంజనేయులు,బోయ వీరేష్ ,ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర యువసేన అధ్యక్షుడు ఆవుల రాము,ఇమ్రాన్,సతీష్ బాబు,చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా నీట్ యూ జి పరీక్షల నిర్వహణ

- 98.10 శాతం విద్యార్థులు హాజరు
- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు, మే 04మనం న్యూస్: జిల్లాలో నీట్ యూ పరీక్ష ప్రశాంతంగా జరిగాయని, 98.10 శాతం విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరైనట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. ఆదివారం నగరం లోని సిల్వర్ జూబ్లీ కళాశాల మరియు క్లస్టర్ యూనివర్సిటీ లలో నీట్ యూ పరీక్ష లు జరుగుతున్న తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు.. పరీక్ష నిర్వహణ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కర్నూలు నగరం లోని 16 పరీక్షా కేంద్రాల్లో నీట్ యూ పరీక్ష లు నిర్వహించడం జరిగిందన్నారు..



ఈ పరీక్షకు మొత్తం 4466 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా, ఇందులో 4381 విద్యార్థులు పరీక్ష కు హాజరు కాగా 85 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని, 98.10 శాతం విద్యార్థులు నీట్ యూ పరీక్ష కు హాజరయ్యారని కలెక్టర్ తెలిపారు.. అన్ని పరీక్ష కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

## రౌడీషీటర్లకు ఎస్సైకౌన్సెలింగ్



తుగ్గలి, మే 4(మనం న్యూస్ ): నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని జొన్నగిరి సబ్ ఇన్ స్పెక్టర్ ఎన్ సి మల్లికార్జున పేర్కొన్నారు. కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పటేల్ ఆదేశాల మేరకు నేర నియంత్రణ,శాంతి భద్రత పరిరక్షణలో భాగంగా జొన్నగిరి పొలిటిషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్లకు ఆదివారం ఎస్త్రై ఎన్.సి మల్లికార్జున కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగాఎస్త్రై మాట్లాడుతూ చెడు అలవాట్లకు స్వస్తి చెప్పి సత్ప్రవర్తనతో మెలగాలని, ఎవరైనా దానికి భిన్నంగా వ్యవహరిస్తే ఉపేక్షించి లేదని పోలీసులు స్పష్టం చేశారు. మండలంలో ఎక్కడైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా చర్యలు తప్పవని ఎస్త్రై రౌడీ షీటర్లకు హెచ్చరించారు.ఎవరైనా సత్ప్రవర్తన మార్చుకోకుండా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మహర్షి భగీరథుడి జయంతి వేడుకలు



ములుగు, మే 4(మనంప్రతినిధి): మహర్షి భగీరథుడి జయంతి పురస్కరించుకొని ములుగు జిల్లా కేంద్రం లో ములుగు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధ్వర్యంలో శ్రీ మహర్షి భగీరథడు జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క , జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ శబరిష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ భగీరథ శ్రీ మహర్షి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మంత్రులు పొన్నం, సీతక్క మాట్లాడుతూ అసాధ్యం కానీ పనిని సాధ్యం చేసే ప్రతి మనిషి భాగీరతుడే అని ,పవిత్ర మైన గంగా నదిని స్వర్గం నుండి భూమికి తపస్సు చేసి తిసుకువచ్చిన గొప్ప మహర్షి అనికొనియాడరు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రవీందర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు నలువల శ్రీధర్, జిల్లా ప్రసిడెంట్ కోడిపక రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి కురిమిల్ల మహేందర్, కార్యదర్శి కోడిపక మహేందర్, స్టేట్ కమిటి మెంబర్ సోమ వంశీ, జెట్టి పున్నం చందర్, గౌరవ అధ్యక్షులు కోడిపక కట్టయ్య, కనుగల సుధాకర్, నలువల నర్సయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక ప్రవృత్తిని కలిగి ఉండాలి



కర్నూలు, మే 04మనం న్యూస్: చిన్మయ మిషన్ కర్నూలు శాఖ, లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్ ల సంయుక్త ఆధ్వర్యంలో వెంకటరమణ కాలనీ చిన్మయ ప్రభావలి లో దేశభక్తిని సూచించే చిత్రాలపై చిత్రలేఖన పోటీలను నిర్వహించారు .ఈ సందర్భంగా చిన్మయ మిషన్ శిబిరాచార్యులు పూజ్య స్వామిని సుప్రీమానంద సరస్వతి మాట్లాడుతూ వేసవి సంస్కార సాధనా సబిరంలో భాగంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూలు మెల్విన్ జోన్స్ భాగస్వామ్యంతో ఈ చిత్రలేఖన పోటీలను నిర్వహిస్తున్నామన్నారు . కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ వైద్యులు డాక్టర్ శంకర శర్మ మాట్లాడుతూ చిన్నారులు ఆధ్యాత్మిక భావనను కలిగి ఉండేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూలు మెల్విన్ జోన్స్ ప్రతినిధి మాజీ లయన్స్ అడిషనల్ జిల్లా క్యాబినెట్ సెక్రటరీ లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ చిన్నారులలో దేశభక్తిని పెంపొందించడానికి ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ ఉపాధ్యక్షులు రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మురారి శంకరప్ప, రిటైర్డ్ డి.ఎస్పి పాపారావు, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

**భూమ్మీద** సగానికి సగం జనాభా తాగునీటి కోసం భూగర్భజలాల మీదే ఆధారపడుతోంది. మరో 43 శాతం మంది వ్యవసాయ అవసరాల కోసం భూగర్భ జలాల మీదే ఆధారపడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా 2.5 బిలియన్ల మంది ప్రజలు తమ ప్రాథమిక దైనందిన అవసరాల్ని భూగర్భ జలాల ద్వారానే తీర్చుకుంటున్నారు. భూమ్మీద మానవజాతి రానున్న 2100 నాటికి 11 బిలియన్లకు చేరుకుంటుందని శాస్త్రీయ అంచనాలు చెబుతున్నాయి. నేల, నీరు, వాతావరణాల్ని కలుషితం చేయకుండా మానవులు తమ ఆహార అవసరాల్ని తీర్చుకోవాల్సి ఉంటుంది. ఆ జాగ్రత్తల్ని పాటించకపోతే బుక్కెడు బువ్వ కూడా కరవై పోయే ప్రమాదంలో పడుతుంది మానవజాతి. ఇందుకోసం ప్రధానంగా భూగర్భజలాల్ని పదిలంగా వినియోగించాల్సిన అవసరం ఉంది. కాగా ప్రస్తుతం భారతదేశ భూగర్భజలాల స్వచ్ఛత నానాటికీ తీసికట్టుగానే ఉన్నట్టు కేంద్ర భూగర్భ జలమండలి విడుదల చేసిన ఒక నివేదిక హెచ్చరిస్తోంది. భూగర్భజలాల్లో నైట్రేట్, ఫ్లోరైడ్, యురేనియం, ఆర్సెనిక్ వంటి కాలుష్యకారకాలు ప్రమాదకర స్థాయిలో ఉన్నాయని ఆ నివేదిక చెప్పింది. నానాటికీ పెరిగిపోతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రజలు భూగర్భజలాల్ని దుర్వినియోగం చేసినట్టయితే, దారుణ విపరిణామాల్ని ఎదుర్కోవలసి వస్తుంది. ఈ నేపథ్యంలో ఇవాల్టి 'ముద్ర' భారత దేశ భూగర్భ జలాల స్థితిగతుల గురించిన వివరాల్ని పాఠకులతో పంచుకుంటోంది.

# భూగర్భ శోకం!



ప్రపంచంలోనే భూగర్భ జలాల్ని అత్యధికంగా వినియోగించుకునే దేశం భారతదేశమే! మనదేశ భూగర్భజలాల్లో 87 శాతం నీటిపారుదల కోసం, 11 శాతం గృహ అవసరాల కోసం వినియోగిస్తున్నారు. కాగా మానవజాతికి ప్రాణాధారమైన ఈ భూగర్భజలాలు ఇవాళ మనదేశంలో కాలుష్యం బారిన పడ్డాయి. మానవ కార్యకలాపాలు, సహజ ప్రాకృతిక పరిణామాలు ఈ కాలుష్యానికి కారణమవుతున్నాయని ఇటీవల కేంద్ర భూగర్భ జలమండలి (సిజిడబ్ల్యుబి) విడుదల చేసిన 'వార్షిక భూగర్భ జల నాణ్యత' నివేదిక హెచ్చరించింది. ఈ దిశగా సేకరించిన భూగర్భ జలనమూనాల్లో ఐదవ వంతు జలాల్లో నైట్రేట్ల వంటి కాలుష్య కారకాలున్నాయి, ఇవి కూడా సురక్షిత పరిమితులకు మించి ఉన్నాయి. వీటితోపాటు ఆ జలాల్లో రేడియో ధార్మిక యురేనియం కూడా గణనీయ పరిమాణంలో ఉంది. 'జనాభా పెరుగుదల వల్ల చోటుచేసుకుంటున్న ఒత్తిళ్ళు, పారిశ్రామిక కార్యకలాపాలు, వ్యవసాయ పద్ధతులు భూగర్భజల నాణ్యతను నిర్వహించడం, మెరుగుపరచడం వంటి ప్రధాన చర్యలకు అడ్డంకిగా మారాయి' అని ఆ నివేదిక పేర్కొంది. వీటితోపాటు అడ్డూఆపు లేని పట్టణీకరణ, అసహజ వాతావరణ మార్పులు కూడా భూగర్భజల నాణ్యతకు పెనుసవాళ్ళుగా పరిణమించాయి.

## వీక్షణం

సమగ్ర భూగర్భ జలనాణ్యతకు సంబంధించిన అంచనా కోసం గత మే, 2023లో 15,259 భూగర్భ జలనమూనాల్ని సేకరించారు. వీటిలో 19.8 శాతం నమూనాలలో నైట్రేట్ అనుమతించిన పరిమితికి మించి ఉండగా, మరో 9.04 శాతం నమూనాల్లో ఫ్లోరైడ్, 3.55 శాతం నమూనాల్లో ఆర్సెనిక్ ఉన్నట్టు తేలింది. సేకరించిన నమూనాల్లో చాలామటుకు నిర్ణీత స్థాయి కన్నా గణనీయస్థాయిలో ఇనుము (13.20%), క్లోరైడ్ (3.07%), విద్యుత్ వాహకత్వం (7.25%), యురేనియం (6.60%) ఎక్కువగా ఉన్నట్టు గుర్తించారు. ఆర్సెనిక్, ఫ్లోరైడ్, యురేనియం, నైట్రేట్‌లు ప్రత్యక్షంగాను, పరోక్షంగాను మానవాళికి ప్రమాదకర ఆరోగ్య సమస్యల్ని కలుగజేస్తాయని నివేదిక చెబుతోంది.

### ప్రధాన భూగర్భ జలకాలుష్య కారకం-నైట్రేట్

ఈ ప్రభుత్వ నివేదిక 'నైట్రేట్'ను అత్యంత ప్రమాదకర భూగర్భ జలకాలుష్య కారకంగా గుర్తించింది. భారతదేశంలోని దాదాపు 56 శాతం జిల్లాల్లో సురక్షిత పరిమితిని మించి 45 మిల్లీగ్రామ్స్/లీటర్ నైట్రేట్ ఉండడాన్ని ఆ నివేదిక 'అత్యంత ఆందోళనకర అంశం'గా పేర్కొంది. రాజస్థాన్, కర్ణాటక, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో ఈ సమస్య ఎక్కువగా ఉంది. ఈ రాష్ట్రాల నుంచి సేకరించిన నీటినమూనాల్లో 40 శాతం కంటే ఎక్కువ నైట్రేట్ ఉన్నట్టు గుర్తించారు. మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తదితర రాష్ట్రాల్లో కూడా భూగర్భజలాల్లో సురక్షిత స్థాయి కంటే ఎక్కువగా నైట్రేట్ కారకాలు ఉన్నట్టు తేలింది. ఇది ఆందోళనకరమైన పరిస్థితి అని నివేదిక పేర్కొంది. ఈ కాలుష్య తీవ్రత ఎక్కువగా ఉన్న 15 జిల్లాల్లో, దాదాపు సగం మహారాష్ట్రలోనే ఉన్నాయి. అంటే ఏడుజిల్లాలు, ఇక రెండోస్థానంలో ఉన్న తెలంగాణలో మూడు నైట్రేట్ ప్రభావిత జిల్లాలున్నాయి. వ్యవసాయ వ్యర్థాలు, విచక్షణారహితంగా నత్రజని ఆధారిత ఎరువుల వినియోగం వల్ల నైట్రేట్ కాలుష్యకారకాలు భూగర్భజలాల్లో చేరతాయి. భూగర్భ జలాల నాణ్యతపై కాలానుగుణ ప్రభావాన్ని అంచనా వేయడానికి సిజిడబ్ల్యుబి సేకరించిన 4,982 జలనమూనాల విశ్లేషణల్లో వర్షాకాలానికి ముందు, తరువాత కూడా ఈ నైట్రేట్ ప్రభావం కనిపించింది. రుతుపవనాల ప్రభావం తరువాత సురక్షిత స్థాయికి మించి నైట్రేట్ కాలుష్యస్థాయి స్వల్పంగా పెరిగినట్టు నివేదిక తెలిపింది. అంటే వర్షాకాలానికి ముందు 30.77% ఉండగా, వర్షాకాలం తరువాత ఇది 32.66 శాతానికి పెరిగింది. జంతు వ్యర్థాల నిర్వహణలో లోపాలు, పశుపోషణ పద్ధతుల్లో లోపాలు కూడా నైట్రేట్ కాలుష్యానికి కారణమవుతాయి. త్రాగునీటిలో కూడా అధిక స్థాయిల్లో నైట్రేట్ ఉన్నట్టుగా ఈ నివేదిక పేర్కొంది. దీనివల్ల శిశువులకు 'మెథొమోగ్లోబినేమియా' అనే ప్రాణాంతకస్థితి కలుగుతుంది. ఈ రుగ్మతనే 'బ్లూబేబీ సిండ్రోమ్' అని పిలుస్తారు.

### భూగర్భ జలాల కాలుష్య కారకం-యురేనియం

దేశంలోని అనేక ప్రాంతాల్లోని భూగర్భజలాల్లో యురేనియం ప్రమాదకర స్థాయిలో ఉందని ఈ నివేదిక హెచ్చరిస్తోంది. నివేదిక ప్రకారం 6.60% నమూనాలలో రేడియో ధార్మిక మూలకం యురేనియం సురక్షిత స్థాయి కంటే 30 పిపిబి (పార్ట్స్ పర్ బిలియన్) ఎక్కువగా ఉందని తేలింది. ఈ యురేనియం కలుషిత నమూనాలలో రాజస్థాన్ 42 శాతం, పంజాబ్ 30 శాతంగా ఉన్నాయి. ఇక్కడి భూగర్భ జలాల్లో యురేనియం 100పిపిబి స్థాయి కంటే ఎక్కువగా ఉంది. పంజాబ్ భూగర్భజలాల కాలుష్యానికి ప్రధాన కారణం అధికమోతాదులో రసాయన, కృత్రిమ ఎరువులను వాడడమేనని నివేదిక పేర్కొంది. కాగా తమిళనాడు, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్‌లలో భూగర్భజలాలు కలుషితం కావడానికి భౌగోళిక కారకాలు కారణమని నివేదిక తెలిపింది. హర్యాణా, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, తమిళనాడు, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, బీహార్, తదితర రాష్ట్రాల నీటినమూనాలను పరిశీలించగా, కొన్ని స్థానిక ప్రాంతాల్లో సురక్షిత స్థాయి కన్నా ఎక్కువగా యురేనియం సాంద్రత ఉన్నట్టు తేలింది. మధ్యప్రదేశ్, కర్ణాటకల్లో కాస్త తగ్గుదల నమోదు కాగా, 2019తో పోల్చితే 2023లో యురేనియంతో కలుషితమైన భూగర్భజలాలు కలిగిన జిల్లాల సంఖ్య ఉత్తరప్రదేశ్‌లో గణనీయంగా పెరిగింది. ఈ ప్రాంతాల్లో భూగర్భజలాల్లో యురేనియం 30పిపిబిల కన్నా ఎక్కువగానే ఉంది. అయితే 2023లో ఎక్కువ ప్రాంతాల నుంచి నమూనాలు సేకరించడం (సుమారు 700 నమూనాలు) కూడా ఇలా ఈ సంఖ్య అధికంగా నమోదు కావడానికి కారణమై ఉండవచ్చునని నివేదిక పేర్కొంది.

> భారతదేశంలోని దాదాపు **56%** జిల్లాల్లో సురక్షిత పరిమితిని మించి **45** మిల్లీగ్రామ్స్/లీటర్ నైట్రేట్ ఉండడాన్ని కేంద్ర భూగర్భ జలమండలి నివేదిక 'అత్యంత ఆందోళనకర అంశం'గా పేర్కొంది.

### త్రాగునీటిలో...

సిజిడబ్ల్యుబి నివేదికలో ప్రస్తావించిన మరో విషయం ఆందోళన కలిగిస్తోంది. భూగర్భ జలాల్లో యురేనియం సాంద్రతకు, మానవుల ఎముకల్లో ఉండే యురేనియంకు మధ్య బలమైన సంబంధం ఉందని నివేదిక చెబుతోంది. త్రాగునీటి ద్వారా మనుషుల ఎముకలు యురేనియం ప్రభావానికి లోనవుతున్నాయని నివేదిక చెప్పింది. యురేనియం ప్రధానంగా త్రాగునీరు, ఆహారం, గాలి, వృత్తిపరమైన కారణాల ద్వారా మానవ శరీరకణజాలంలోకి ప్రవేశిస్తుంది, కొన్ని సందర్భాల్లో ప్రమాదవశాత్తు కూడా ఇది జరుగుతుంది. ఫలితంగా ఇది కాన్సర్, మూత్రపిండాల వ్యాధులకు కారణమవుతుంది.

> దేశంలో **70%** నీరు కలుషితమై పోయింది. నీటి నాణ్యతలో భారతదేశం అట్టడుగు స్థాయిలో ఉంది. కలుషిత నీటిని త్రాగడం వల్ల దేశంలో ఏటా **2,00,000** మంది మరణిస్తున్నారు.

### ఫ్లోరైడ్, ఆర్సెనిక్ స్థాయిల్లో పెరుగుదల

ఈ నివేదిక కోసం సేకరించిన 9.04% నమూనాల్లో సురక్షిత స్థాయికి మించి ఫ్లోరైడ్ కాలుష్య కారకాలున్నాయి. మరో 3.55 శాతం నమూనాల్లో ఆర్సెనిక్ కాలుష్యం ఉందని నివేదిక చెప్పింది. ఇది ఆందోళనకరమైన విషయం. ఈ రెండురకాల కాలుష్యాలకు దీర్ఘకాలం ప్రభావితమైతే తీవ్ర అనారోగ్య సమస్యల్ని ఎదుర్కోవలసి వస్తుంది. ఫ్లోరైడ్ ద్వారా ఫ్లోరోసిస్, ఆర్సెనిక్ ద్వారా కాన్సర్ లేదా చర్మసంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంటుంది. పశ్చిమబెంగాల్, జార్ఖండ్, బీహార్, ఛత్తీస్‌గఢ్‌లలోని భూగర్భజలాల్లో ఆర్సెనిక్ సాంద్రతలు ఎక్కువగా ఉన్నాయి. దేశంలోని 263 జిల్లాల్లోని భూగర్భ జలాల్లో ఫ్లోరైడ్ కాలుష్యం ఉండడం ఆందోళనను కలిగిస్తోంది. ఫ్లోరైడ్ కాలుష్యం అంటే భూగర్భ జలాల్లో అనుమతించిన పరిమితి 1.5 మిల్లీగ్రామ్స్/లీటర్ కంటే ఫ్లోరైడ్ సాంద్రత ఎక్కువగా ఉండడం. రాజస్థాన్ (31 మిల్లీగ్రామ్స్/లీటర్), హర్యాణా (17), కర్ణాటక (19), తెలంగాణ (28), గుజరాత్ (25), పంజాబ్ (17), ఆంధ్రప్రదేశ్ (17)లలో ఫ్లోరైడ్ కాలుష్యం తీవ్రంగా ఉంది. రాజస్థాన్, హర్యాణా, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో వర్షాకాలంలో ఫ్లోరైడ్ కాలుష్యం కాస్త తగ్గినప్పటికీ, అది సమస్య తీవ్రతను తగ్గించేది కాదు.

> రానున్న **2050** నాటికి భారతదేశంలో దాదాపు **30** నగరాలు తీవ్ర నీటిసమస్యను ఎదుర్కోనున్నాయి. జైపూర్, ఇండోర్, థానే, వదోదర, శ్రీనగర్, రాజ్‌కోట్, కోట, నాసిక్, విశాఖపట్టణం, బెంగళూరు, కోల్‌కతా, అహ్మదాబాద్, జబల్పూర్, ముంబై, లక్నో, హుబ్లి-ధార్వాడ్, నాగ్‌పూర్, చండీగఢ్, అమృత్‌సర్, లూథియానా, జలంధర్, పూణె, ధన్‌బాద్, భోపాల్, గ్వాలియర్, సూరత్, ఢిల్లీ, అలీఘర్, కోజికోడ్, కన్నూర్ నగరాలు భవిష్యత్తులో తీవ్ర తాగునీటి కొరతను ఎదుర్కోనున్నాయని అధ్యయనాలు చెబుతున్నాయి.

### దుర్వినియోగమే కారణం

కేంద్ర భూగర్భ జలమండలి విడుదల చేసిన 2024 నాటి నివేదిక దేశంలో భూగర్భ జలాల వెలికితీతను 60.4 శాతంగా అంచనా వేసింది.

పెరుగుతున్న జనాభా, అసమగ్ర వ్యవసాయ పద్ధతులతోపాటు, పట్టణాలు, నగరాలు భూ ఉపరితలం మీద లభించే నీటి కంటే, భూగర్భ జలాల మీదే ఎక్కువగా ఆధారపడడం దీనికి కారణం. మైదాన ప్రాంతాలు ఆక్రమణలకు గురవుతున్నాయి. నీటివనరుల మీద అక్రమ నిర్మాణాలు ఎక్కువయ్యాయి. ఫలితంగా ఎప్పటికప్పుడు నీటి నిల్వల నిర్వహణ, నీటి వనరుల నిర్వహణ వంటి పటిష్టమైన చర్యలకు ఆస్కారం లేకుండా పోతోంది. భూగర్భ జలాల శ్రేయస్సుకు, పునరుత్పత్తికి మూలాధారమైన చదును చేయని భూముల్ని దుర్వినియోగపరిచి, చదును చేసిన భూముల్ని విస్తరించడం ఆందోళనకరంగా మారిందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భూగర్భ జలాలు అతిగా దుర్వినియోగానికి గురవుతున్న ప్రాంతాల్లో నీటి వెలికితీతకు సంబంధించి కఠినమైన నియంత్రణా వ్యవస్థల్ని ఏర్పరచాలి. సమర్థమంతమైన వ్యవసాయ పద్ధతుల్ని ప్రోత్సహించాలి. కాలుష్య ధోరణి, స్వభావాల్ని ఎప్పటికప్పుడు అంచనా వేయడానికి 'రియల్-టైమ్ డేటా' విశ్లేషణల్ని ఉపయోగించుకోవాలి. భూగర్భ జలాల కాలుష్య తీవ్రత, దాని పరిణామాల గురించి ప్రజలకు సదవగాహన కల్పించాలి.భూగర్భ జలాల కాలుష్య తీవ్రత, దాని పరిణామాల గురించి ప్రజలకు సదవగాహన కల్పించాలి. ఫ్లోరైడ్, నైట్రేట్ కాలుష్యాన్ని తగ్గించడానికి లవణీయత ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో వర్షపు నీటి సంరక్షణ, వ్యవసాయంలో ఫాస్ఫేటు వినియోగం తగ్గింపు వ్యూహాల వంటి చర్యల్ని ప్రోత్సహించాలి. భారతదేశ భూగర్భ జల సమస్యల్ని నిర్ధారించడంలో వ్యవస్థాగత జఢత్వం, విచ్ఛిన్నకర ప్రయత్నాల్ని కూడా నివేదిక ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి. భూగర్భజల సంక్షోభాన్ని నివారించడానికి శాస్త్రీయ కార్యాచరణ విధానాలు, సామాజిక అవగాహన, సామాజిక జోక్యం వంటివి చాలా అవసరం. ఈ సమస్య పరిష్కారానికి కఠినమైన పర్యవేక్షణ, పటిష్ట విధానాల అమలుతో కూడిన సమగ్ర ప్రణాళికా విధానాన్ని రూపొందించాల్సిన అవసరం ఉంది.

**- పసుపులేటి గీత (అసిస్టెంట్ ఎడిటర్)**

# అడుగంటుతున్న నీటిజాడలు

## కిటికీ



ప్రపంచ భూగర్భ జలాల వినియోగంలో భారతదేశం 2021లో అగ్రస్థానంలో ఉండేది. మనదేశం అప్పటి వరకు 251 బిలియన్ క్యూబిక్ మీటర్‌ల భూగర్భ జలాల్ని వినియోగించేది. ఈ విషయంలో అమెరికా, చైనాలు కూడా మన తరువాతే. అయితే ఇప్పుడు అడుగంటుతున్న భూగర్భజలాల పుణ్యమాని 2050 నాటికి తీవ్ర తాగునీటి, సాగునీటి ఎద్దడిని ఎదుర్కోబోతోంది భారతదేశం. ప్రపంచవ్యాప్తంగా భూగర్భ జలాల వినియోగం ఏటా ఒకటి నుంచి రెండుశాతం పెరుగుతోంది. చిన్ననీటి వనరులైన చెరువులు, కుంటలు క్రమేణా అదృశ్యమై పోతున్నాయి. ప్రపంచ జనాభాలో రెండుబిలియన్ల మంది రక్షిత తాగునీటికొరతను ఎదుర్కొంటున్నారు, నాలుగు బిలియన్ల మంది ఏటా ఒక్కనెల పాటు తీవ్ర నీటిసంక్షోభానికి గురవుతున్నారు. నీతిఆయోగ్ 2018లో నిర్వహించిన 'మిశ్రమ నీటి నిర్వహణ సూచిక' అధ్యయనం ప్రకారం, 'భారతదేశం చరిత్రలో కనీవినీ ఎరుగని స్థాయిలో నీటి కొరతను ఎదుర్కోనుంది. దేశ జనాభాలో ఆరుకోట్ల మంది భవిష్యత్తులో తీవ్ర నీటిఎద్దడిని ఎదుర్కొంటారు. మరో 40 శాతం మందికి 2030 నాటికి తాగునీరు దొరకడం దుర్లభమై పోతుంది. దేశంలో 70 శాతం నీరు కలుషితమై పోయింది. నీటి నాణ్యతలో భారతదేశం అట్టడుగు స్థాయిలో ఉంది. కలుషిత నీటిని త్రాగడం వల్ల దేశంలో ఏటా రెండు లక్షల మంది మరణిస్తున్నారు. సెంట్రల్ వాటర్ కమిషన్ (సిడబ్ల్యుసి) అభిప్రాయం ప్రకారం వినియోగించదగిన సగటు నీటినిల్వలు ఏడాదికి 1,123 బిలియన్ క్యూబిక్ మీటర్లు. కాగా పెరుగుతున్న నీటిడిమాండ్ ప్రకారం రానున్న 2050 నాటికి 1,447 బిలియన్ క్యూబిక్ మీటర్లకు పెరగనుంది. నీటి దుర్వినియోగం నిరాటంకంగా కొనసాగడం వల్ల నీటినిల్వలు క్షీణించి పోతున్నాయి, 2001లో తలసరి నీటి లభ్యత 1,816 క్యూబిక్ మీటర్లుగా ఉండగా, 2011 నాటికి అది 1,544 క్యూబిక్ మీటర్ల స్థాయికి పడిపోయింది. సాగునీటి వినియోగంలో 65 శాతం, గ్రామీణ నీటి సరఫరాల్లో 85 శాతం, పట్టణ, నగర నీటి సరఫరాల్లో 50 శాతం కేవలం భూగర్భజలాల మీదే దేశం ఆధారపడి ఉంటుంది. అయితే ఈ భూగర్భ జలాలు కూడా క్రమేణా క్షీణిస్తున్నాయి. ప్రస్తుతం లభ్యమవుతున్న నీటి నిల్వల్లో 85 శాతం వ్యవసాయ అవసరాలకే సరిపోతోంది. దీన్ని తగ్గించగలిగితేనే భవిష్యత్తులో నీటి సంక్షోభాన్ని సమర్థమంతంగా ఎదుర్కోవడం సాధ్యమవుతుంది. భారతదేశంలో రైతులు ఎక్కువగా వరి, గోధుమ, చెరకు, అరటి సాగులోనే ఉన్నారు. ఈ పంటలకు నీటి అవసరం ఎక్కువగా ఉంటుంది. ఈ పరిస్థితిని మార్చడానికి ప్రభుత్వం తక్కువ నీటి వినియోగంతో పండే పంటలకు ఎక్కువ మద్దతు ధరను ప్రకటించాల్సి ఉంటుంది. దీనితోపాటు చిన్ననీటి వనరులైన చెరువులు, కుంటల నిర్మాణాన్ని కూడా పెద్దయెత్తున చేపట్టాల్సి ఉంటుంది.

> నీటి అవసరాల్ని దృష్టిలో ఉంచుకుని నిర్వహణా విధానాల్ని రచించలేక పోతే, **2030** నాటికి నీటి అవసరాలు- లభ్యతల మధ్య వ్యత్యాసం **40%**కి పెరిగిపోతుందని అంచనాలు చెబుతున్నాయి. ఈ నీటి సంక్షోభం కారణంగా స్థూల దేశీయోత్పత్తి మీద అదనంగా **6%** భారం పడడం వల్ల అవాంఛనీయ ఆర్థిక పరిణామాలుంటాయి.

ఇక మన తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే, ఆంధ్రప్రదేశ్ తీవ్రమైన తాగునీటి సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. రాష్ట్రంలోని జలాశయాల్లో నిర్దిష్టస్థాయిలో నీటి మట్టాలు లేవు. ఈ సమస్యను అధిగమించడానికి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. పార్వతీపురం, మన్యం జిల్లాల్లో గిరిజనులు తాగునీటి కొరతతో సమస్యలు ఎదుర్కొంటున్నారు. తెలంగాణకు తీవ్రనీటికొరత సమస్య ఎదురుకానుంది. శ్రీపాద ఎల్లంపల్లి, శ్రీరామ్‌సాగర్, నాగార్జున సాగర్ వంటి భారీనీటిపారుదల ప్రాజెక్టుల్లో నానాటికి కుంచించుకు పోతున్న నీటిమట్టాలు కేవలం వ్యవసాయ రంగాన్ని మాత్రమే ప్రభావితం చేయట్లేదు, అవి ప్రస్తుత మేనెలలో తెలంగాణలో తీవ్ర తాగునీటి సమస్యకు కూడా దారితీసే ప్రమాదం ఉంది. తెలంగాణలోని గోదావరి బేసిన్ ప్రాజెక్టులకు సంబంధించిన రైతాంగం సాగునీటి సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు సామర్థ్యం 20.18 టిఎంసిలు, కాగా ప్రస్తుతం దాని నీటిమట్టం 12 టిఎంసిలకు తగ్గిపోయింది. శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు పరిస్థితి కూడా దాదాపు ఇలాగే ఉంది. కృష్ణా బేసిన్ ప్రాజెక్టుల విషయానికి వస్తే, నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ పరిస్థితి కూడా ఆందోళనకరంగానే ఉంది. హైదరాబాద్, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం పట్టణాల దాహార్తి తీరడానికి ఈ ప్రాజెక్టే మూలాధారం. ప్రస్తుతం నాగార్జున సాగర్ ప్రాజెక్టులో 150 టిఎంసిల నీరుంది, ఇది నికర నీటినిల్వ 312 టిఎంసిల కన్నా తక్కువే. హైదరాబాద్ నగరంలోని సైబరాబాద్‌లో గేటెడ్ కమ్యూనిటీస్‌లో ఆకాశహర్మ్యాల నిర్మాణం ఊపందుకోవడంతో భూగర్భజలాల మట్టం తగ్గుముఖం పట్టింది.



అధికారిక అంచనాల ప్రకారం గతంలో 15 మీటర్ల లోతున లభించే భూగర్భజలాలు ఇప్పుడు 25 మీటర్ల లోతుకు వెళ్ళిపోయాయి. నగరంలో ప్రతినెలా వాటర్‌ట్యాంకుల ఖర్చు పది లక్షల రూపాయల నుంచి 15 లక్షల రూపాయలకు పెరిగిపోతోంది.

**- కల్కి**

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No:3-88, Gosala village, Penamaluru Mandal, Krishna District 521151(AP), And Published at H.No.23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet Guntur(District) AP-522002. EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939.